జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి


ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | గురువారం 10 జూలై 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com




# ప్రజల సేవ కోసమే టెక్నాలజీ

- ప్రజలకు ఉపయోగపడినప్పుడే సాంకేతికతకు సార్థకత
- ప్రజలకు వైద్య ఖర్చులు పెరిగిపోతున్నాయ్... భారం తగ్గించాలి
- పంటల సాగు మొదలుకుని... మార్కెటింగ్ వరకు రైతులకు అండగా నిలవాలి
- పేదలకూ నాణ్యమైన విద్య అందాలి... వారి భవిష్యత్ అందంగా ఉండాలి
- వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చేపడుతున్న కార్యక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**అమరావతి**

అప్పుడు.. ఇప్పుడు.. ఎప్పుడైనా సరే తాను టెక్నాలజీ గురించి పదే పదే మాట్లాడేది ప్రజల కోసం.. ప్రజలకు మెరుగైన సేవలందించడం కోసమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వివిధ శాఖల్లో గేట్స్ ఫౌండేషన్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలోని మొదటి బ్లాకులో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. వ్యవసాయం, విద్య, వైద్యం, పర్యావరణం, ఇన్ఫ్రా, ఆర్టీజీఎస్, స్వర్ణాంధ్ర విజన్-2047, ప్రభుత్వ పాలనలో ఉద్యోగుల కెపాసిటీ బిల్డింగ్ వంటి అంశాల్లో - మిగతా3లో



## రిటైర్మెంట్ తర్వాత 'రాజకీయాలకు దూరంగా'

- "రిటైర్మెంట్ తర్వాత వేదాలు, ఉపనిషత్తులు చదవడంతోపాటు, ప్రకృతి వ్యవసాయానికే సమయాన్ని కేటాంచాలని నిర్ణయించుకున్నా
- ప్రకృతి వ్యవసాయం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.
- సహకార శాఖ మంత్రిగా తన ప్రయాణం ఎంతో అద్భుతంగా ఉంది
- కేంద్ర హోం మంత్రి అమిత్ షా

# మెగా పేరెంట్ టీచర్ మీట్ 2.0

- రాష్ట్ర వ్యాప్తంగా హాజరు కానున్న 2 కోట్ల మంది విద్యార్థులు-తల్లితండ్రులు-ఉపాధ్యాయులు
- సరికొత్త రికార్డు దిశగా ఈ సమావేశం
- పుట్టపర్తిలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌కు హాజరు కానున్న సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమైంది. ఒకే రోజున 2 కోట్ల మందితో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ ప్రభుత్వం నిర్వహించనుంది. విద్యార్థులు, టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్య కమిటీలు, ఉద్యోగులు, అధికారులు, దాతలు, పూర్వ విద్యార్థులు...ఇలా అందరినీ ఒక చోటుకు ప్రభుత్వం తీసుకొస్తోంది. ఈ బృహత్తర కార్యక్రమాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనతో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో కార్యక్రమం. రేపు పుట్టపర్తి నియోజకవర్గం, కొత్తచెరువు జడ్పీ పాఠశాలలో ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ హాజరు కానున్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఉపాధ్యాయులతో సీఎం మాట్లాడనున్నారు. 61 వేల విద్యాసంస్థలు...2 కోట్లమంది - మిగతా3లో

# పోలీసుల్లారా.. చంద్రబాబు రేపు మిమ్మల్ని మోసం చేయొచ్చు

- రైతుల తలలు పగలకొడతారా?
- 1,200 మందిని జైల్లో పెడతారా?
- రాష్ట్రంలో ఉంది పోలీసులా? రాక్షసులా?
- కూటమి ప్రలోభాలు,లంచాలకు పోలీసులు లొంగొద్దు
- రేపు పోలీసులను కూడా చంద్రబాబు మోసం చేయొచ్చు
- అప్పుడు కూడా నేనే మీ తరుపున పోరాటం చేయాల్సి వస్తుంది



**చిత్తూరు**

బంగారుపాళ్యంలో ఇవాళ పోలీసులు వ్యవహరించిన తీరును వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. రైతులను ఏదో రౌడీ షీటర్లుగా వ్యవహరిస్తూ దురుసుగా ప్రవర్తించారంటూ పోలీసులపై మండిపడ్డారాయన. 'రైతుల తలలు పగలకొడతారా? 1,200 మందిని జైల్లో పెడతారా?. రాష్ట్రంలో ఉంది పోలీసులా? రాక్షసులా?. కూటమి ప్రలోభాలు,లంచాలకు పోలీసులు లొంగొద్దు. - మిగతా3లో



## ఐఎస్ఎస్‌లో ఫుల్ బిజీగా శుభాన్షు శుక్లా!

- శాస్త్రీయ ప్రయోగాలపై ఉత్సాహం..!
- శుభాన్షు శుక్లా ఆక్సియం-4 మిషన్‌లో భాగంగా ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే.
- తాను చేస్తున్న శాస్త్రీయ ప్రయోగాల గురించి సమాచారం అందించారు
- తాను చాలా బిజీగా ఉన్నా
- తాము ఇక్కడికి వచ్చినప్పటి నుంచి చాలా బిజీగా ఉన్నా

## 'అక్రమ ఓటు'పై వేటు.. ఈసీ చర్యలపై వివాదం ఎందుకు?



- అనర్హులు, నకిలీ ఓటర్లతోపాటు విదేశీయులను ఈ జాబితా నుంచి తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ
- ఓటర్ల నమోదు నిబంధనలు-1960 ప్రకారం రూపొందించిన ఈ దరఖాస్తులోని అంశాలపై ఇప్పుడు వివాదం నడుస్తోంది



## చైనా మెగా డ్యామ్ నిర్మిస్తోంది

- వాటర్ బాంబ్ పేలనున్నది
- సైనిక ముప్పు కంటే ఇది పెద్ద సమస్య
- అరుణాచల్ సీఎం పెమా ఖండూ
- యార్లుంగ్ త్సాంగ్పో నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద ఆనకట్ట ప్రాజెక్ట్‌ను చైనా నిర్మిస్తున్నది

## డిసెంబర్ నాటికి అమరావతి క్వార్టర్స్‌లోకి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

- నియోజకవర్గాల పునర్విభజనను దృష్టిలో పెట్టుకుని నివాస సముదాయాలు ఏర్పాటు
- ఆగస్టులో 10 రోజులపాటు వర్షాకాల సమావేశాలు
- కృష్ణా నది వెంబడి సీఎం అధికారిక నివాసం, రాజ్‌భవన్ ఉంటాయి



**అమరావతి**

ఈ డిసెంబర్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజధాని అమరావతి క్వార్టర్స్‌లోనే ఉంటారని ఏపీ శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు అన్నారు. అమరావతిలో నిర్మాణంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్వార్టర్లను ఆయన బుధవారం పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన - మిగతా3లో

# పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు

- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారన్న మంత్రి అచ్చెన్నాయుడు
- ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకని ప్రశ్న
- పథకం ప్రకారమే రోడ్లపై మామాడి పండ్లు పోశారని విమర్శ
- పోలీసుల పట్ల భాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు



**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో - మిగతా3లో



## ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్

- బిహార్‌లో ఎన్నికల వేళ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సంచలన ప్రకటన
- అన్ని విభాగాల్లో, అన్ని స్థాయిల్లోని ప్రభుత్వ సేవల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోంది
- రాష్ట్రంలో ఎక్కువ మంది మహిళలు శ్రామిక శక్తిలోకి ప్రవేశించి పరిపాలనలో కీలక పాత్ర పోషించేలా చూడటం ఈ నిర్ణయం లక్ష్యం

# ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మంత్రి పదవి ఇవ్వాలి.

ప్రతి మండలం లో గురుకుల పాఠశాలలు నెలకొలపాలి.
రాష్ట్రంలో ఐఐఐటీలు నూతనంగా ఏర్పాటు చేయాలి.
గణేష్ భవాని యాదవ్ డిమాండ్



**పోడూరు, జులై 9,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడ గణేష్ భవాని యాదవ్ డిమాండ్ చేశారు.జిన్నూరు లో బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో బీసీ గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని,రాష్ట్రం లో అదనంగా ఐ ఐ ఐ టీలు నూతనంగా ఏర్పాటు చేయాలని కోరారు. జనాభాలో 56% ఉన్న బీసీలకు సరైన న్యాయం జరగడం లేదన్నారు.బీసీ గురుకుల లో సీటు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.విద్యార్థులు ఎక్కువ ఉండి సీట్లు తక్కువగా ఉండటం వల్ల బీసీ విద్యార్థులు చాలామంది సరైన విద్య అందక నష్టపోతున్నారన్నారు. గతంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉండగా ఆంధ్ర ప్రదేశ్ రాష్టం లో 65 గురుకుల పాఠశాలలు నిర్మించారన్నారు.గత ప్రభుత్వంలో గురుకుల పాఠశాలలు పై చిన్న చూపు చూసారన్నారు. ఇప్పటి ప్రభుత్వం వెంటనే ప్రతి మండలంలో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయాలని,మళ్ళీ ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మంత్రి పదవి ఇస్తేగాని రాష్ట్రంలో గురుకుల పాఠశాలలు, ఐ ఐ ఐ టీలు నూతనంగా ఏర్పాటు కావేమో అని అనుమానం వ్యక్తం చేశారు. కాయా కష్టం చేసుకునే పేద మధ్యతరగతి కుటుంబాలు కుల వృత్తులు. చేతి వృత్తులు. సంచార జాతులకు చెందిన బడుగు బలహీన వర్గాల పిల్లలకు అండగా ఉండాలి అని రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. విద్యా,ఉద్యోగ,సామాజిక రంగాలలో బీసీలకు జరుగుతున్న నష్టాన్ని గ్రామీణ స్థాయి నుండి బీసీ సంక్షేమ కోసం వివరిస్తూ చైతన్యపరిచే కార్యక్రమంలో బీసీ నాయకత్వం కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కు మంత్రి పదవి ఇవ్వాలి అని రాష్ట్ర కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశామన్నారు.ఈ కార్యక్రమంలో కోడె యుగంధర్,కర్నిని గౌరు నాయుడు,వీరవల్లి కృష్ణ,దొంగ రాంబాబు, కడలి ప్రసాద్. పొన్న మండ ముత్యాల రావు, కోరుకొండ సుబ్బారావు.గబ్బిడి నరసింహరాజు (స్వామి) పసర్ల మాధవ నారాయణ, అత్యం చంద్రశేఖర్, వందరపు శ్రీనివాసరావు, వింజరపు శంకరం, కందికట్ల వీర బ్రహ్మం,యం సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

# ప్రతి విద్యార్థి కష్టపడి చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలకు

ఎఫ్ఆర్ఓ కే.యం నయమ్ అలీ





**బద్వేల్ జూలై 9 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు స్థానిక పట్టణంలోని సురేంద్ర నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో బుధవారం ఎఫ్ఆర్ఓ కే,యం, నయమ్ అలీ, డిఆర్ఓ శేషయ్య, ఎఫ్ఎస్ఓ ఖాజావలి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఆవోపా సెక్రెటరీ నాగేశ్వరరావు, తుమ్మలపెంట సురేష్ బాబుల చేతుల మీదుగా స్కూల్ పిల్లలకు విద్యాసామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ కే,యం నయమ్ అలీ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి కష్టపడి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు, అప్పుడే పాఠశాలకు గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిన వారవుతారన్నారు, తాము కూడా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ఈ స్థాయికి రావడం జరిగిందన్నారు, ప్రతి విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటి వాటిని పరిరక్షించే విధంగా పాటుపడాలన్నారు, మొక్కలు నాటడం వలన అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు సురేంద్ర నగర్ పాఠశాలకు అవసరమైన మొక్కలను తమ సిబ్బంది ద్వారా అందజేస్తామన్నారు, నాటిన మొక్కలను వాటి పరిరక్షణ ఉపాధ్యాయులు బాధ్యతగా తిసుకోవాలని సూచించారు, తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారు ప్రతి సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని క్రమం తప్పకుండా విద్యాసామాగ్రి అందజేయడం చాలా సంతోషకరమన్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్ఆర్ఓ, డిఆర్ఓ శేషయ్య, కు పాఠశాల పీ, యస్ హెచ్ఎం సుబ్బరాజ, హైమావతి, రూత్ హెప్సిబా, నందకిషోర్ రెడ్డి పలువురు శాలువాతో వారిని సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది షాజహాన్, మున్న తోపాటు పలువురు పాల్గొన్నారు.

# పరిశుభ్రత, త్రాగునీరు, వర్మీ కంపోస్టింగ్ అంశాలపై మునిసిపల్ కమిషనర్ విస్తృత పర్యటన





**బాపట్ల జూలై 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** పట్టణంలోని పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి బుధవారం విస్తృతంగా పర్యటించారు. పారిశుధ్య పరిరక్షణపై శానిటరీ ఇన్స్పెక్టర్లతో సమావేశమై, కార్మికులు నిర్దేశిత విధంగా తడి, పొడి, హానికర చెత్త వేరు చేసిన తరువాతే చెత్తను సేకరించాలన్న కలెక్టర్ ఆదేశాలను గుర్తుచేశారు. వేరు చేయని చెత్తను తీసుకోవద్దని స్పష్టం చేశారు. తదుపరి, 34వ వార్డు పరిధిలోని దర్శి పెద్ద మస్తాన్ నగర్, కృష్ణ మందిరం ప్రాంతాల్లో ఇంటింటా తిరిగి త్రాగునీటి సరఫరా పై ప్రజల అభిప్రాయాలు తెలుసుకున్నారు. కొంతమంది సరఫరాలో ఇబ్బందులు ఉన్నాయని తెలియజేయగా, వెంటనే ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించి పరిష్కార చర్యలు చేపట్టారు .అంతకు ముందు వర్మీ కంపోస్టింగ్ యూనిట్ ఏర్పాటు కోసం మార్కెట్ యార్డ్ సమీపంలోని కర్లపాలెం రోడ్డు మరియు ఆంధ్ర కేసరి నగర్ ప్రాంతాలలోని మునిసిపల్ స్థలాలను పరిశీలించారు. వీటి అనుకూలతపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. పరిశీలన పర్యటనలో మునిసిపల్ ఇంజినీర్ ఎస్.ఎస్.ఆర్. కృష్ణారెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ సయ్యద్ నజీర్, పురపాలక సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా లేదా ఫోన్ ద్వారా తెలియజేస్తే త్వరితంగా పరిష్కరించబడతాయని కమిషనర్ తెలిపారు.

# రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షుడుని,రాష్ట్ర మంత్రి సత్యకుమార్ ను సత్కరించిన నియోజక వర్గ కన్వీనర్ డా.సలాన శరత్ కుమార్






**పాతపట్నం,జూలై 09 ప్రజా జ్యోతి న్యూస్..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షునిగా పాతపట్నం నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ సలాన శరత్ ఆయనను శాలువా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ ఒక చేతిలో బీజేపీ జెండా మరో చేతిలో ఎన్డీఏ అజెండా రెండింటిని సమపాలలో చూస్తానని రాష్ట్రంలో రాజకీయాలకు ప్రత్యామ్నాయ పార్టీగా బిజెపి ఎదుగుతుందని దానికి తగ్గట్టుగా నాయకులు ,కార్యకర్తలు తమ యొక్క కార్యకలాపాలను రూపొందించాలని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ని కలిసి సత్కరించారు..

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి కింజరాపు రామ్మోహన్ నాయుడు

శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్



**బూర్జ జూలై 9 (ప్రజా జ్యోతి)** ఆమదాలవలస నియోజకవర్గం బూర్జ మండలం కొల్లివలస గ్రామంలో కేజీబీవీ పాఠశాలలో నిర్మించిన అదనపు భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆమదాలవలస నియోజకవర్గంలో బూర్జ మండలం వెనుకబడిందని.. అందుకనే నిధులు కేటాయించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, విద్యారంగానికి, రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం సుపరిపాలనపై తొలి అడుగు కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కూటమి పాలన లో అభివృద్ధిపై ప్రచారం చేశారు .స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్, మాట్లాడుతూ వైసీపీ పాలనలో పింఛన్ల పెంపు 1000 రూపాయల పెంచేందుకు ఐదేళ్ల పాలన పట్టిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వం ఒక్క సంతకంతో పింఛన్ల పెంపు చేసిందని రవికుమార్ తెలిపారు . సూపర్ సిక్స్ పథకాలను 95% పూర్తిచేసి ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న చంద్రబాబు నాయుడు అట్టడుగు వర్గాలను సంపన్నులుగా చేయాలని ఉద్దేశంతోనే పి ఫోర్ లక్ష్యమని అన్నారు త్వరలోనే అన్నదాతలకు అన్నదాత సుఖీభవ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని ఆయన పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఆనెపు రామకృష్ణ నాయుడు మాజీ ఎమ్మెల్సీ పీరు కట్ల విశ్వ ప్రసాద్, వాసు , నగర శ్రీను ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**బద్వేల్ జూలై 9 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ లోని పోరుమామిళ్ల రోడ్డు 7,8 వ వార్డ్ లో ఈరోజు యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. యువనేత రితేష్ రెడ్డి గారికి స్థానిక టిడిపి నేతలు బాణసంచా పేల్చుతూ పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులతో కలిసి చాకలి వీధిలో గడపగడపకు వెళ్లి కూటమి ప్రభుత్వం అందించే పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు, అక్కడి స్థానికులు పలు సమస్యలను యువనేత రితేష్ రెడ్డి దృష్టికి తెచ్చారు. వారి సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న సచివాలయ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు వెంగళరెడ్డి, బిగ్ బాస్, నాగభూషణం, సింగసాని బుజ్జి, జహంగీర్ భాష, ఆలంగీర్, బుల్లెట్ కృష్ణారెడ్డి, షరీఫ్, బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి, మన్యం సుధాకర్ రెడ్డి, శివయ్య స్వామి, లకిడి విజయభాస్కర్, నాగేంద్ర, రాజేష్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రంగనాథ స్వామిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్..

యస్.యస్ చంద్రశేఖర్ ఆజాద్.



**ప్రజా జ్యోతి మద్దికెర** మద్దికెర మండల పరిధిలో పెరవలి వెలసిన శ్రీ రంగనాథస్వామిని దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ యస్.యస్ చంద్రశేఖర్ ఆజాద్ మరియు కసాపురం ఈవో వాణి బుధువారం దర్శించుకున్నారు. అనంతరం స్వామివారికి దేవాదాయ శాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ప్రత్యేకపూజలు చేయించారు.ఈ కార్యక్రమంలో పెరవలి దేవస్థానం ఈవో రెబ్బ వీరయ్య,దేవాదాయ శాఖ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.


## తుగ్గలి ఎస్సై బాల నరసింహులను కలిసిన సొసైటీ మాజీ డైరెక్టర్, వైసీపీ నాయకుల

ముక్కెళ్ల గిడ్డయ్య



**ప్రజా జ్యోతి తుగ్గలి,** మండల కేంద్రమైన తుగ్గలి ఎస్సై బాల నరసింహులను తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన సొసైటీ మాజీ డైరెక్టర్, వైసీపీ నాయకులు ముక్కెల్ల గిడ్డయ్య బుధవారం ఎస్సైను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. ఏ సమస్య వచ్చిన తమను సంప్రదిస్తే ఆ సమస్యను పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని ఎస్ఐ ఈ సందర్భంగా తెలిపారు.

## రాష్ట్ర బిజెపి నూతన సారథిని సత్కరించిన సిరిపురం తేజేశ్వరరావు దంపతులు...



**పాతపట్నం జూలై 9 ప్రజా జ్యోతి న్యూస్..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన పివిఎన్ మాధవ్ ను రాష్ట్ర కార్యాలయంలో సతీ సమేతంగా సతీ సమేతంగా కలసి అభినందనలు తెలియజేసిన శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు .పూర్వ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిని, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ని, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ ని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తపన చౌదరి ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఆయనతో పాటు శ్రీకాకుళం జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు.

## హైడ్రో పవర్ ప్రాజెక్ట్నిర్మాణం ఆలోచన ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్.



**అనంతగిరి మండలం జులై 8. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** గిరిజన ప్రాంతాలలో నెలకొల్పుతున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలు తక్షణమే నిలిపివేసి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి పాంగిశాంతి రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ధర్మరాజు ( పౌల్) లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అనంతగిరి మండలంలోచిట్టంపాడు. గుజ్జెలి. రేగుల పాలెం.త ముటు. కొండిబకోట మొదలగుప్రాంతాలలో నెలకొల్పు ప్రాజెక్టులను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ప్రజలకుఆమోగ్యంలేని ప్రాజెక్టలువలన నష్టమే తప్ప లాభం లేదని నాయకుడు శాంతి రావు అన్నారు. ప్రభుత్వంఎంపికచేసిన గ్రామాలలో హైడ్రో పవర్ ప్రాజెక్టులు నిర్మిస్తే గిరిజన రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని. ప్రాజెక్టు నిర్మాణం వల్ల నదీ జలాలు కనుమరుగై త్రాగడానికి చుక్క నీరు కూడా ఆయా ప్రాంత వాసులకు దొరికే పరిస్థితి ఉండదని నాయకుడుగుర్తు చేశారు. అల్లూరి సీతారామ రాజుజిల్లాకలెక్టర్. సబ్ కలెక్టర్లుబుధవారంనాడు ఎంపిక చేసిన గ్రామాలకు వస్తున్నారు అనే సమాచారం ప్రజలకు తెలియడంతో అధికారులను అడ్డుకునేందుకు గిరిజన రైతులు. ప్రజలు సిద్ధంగా ఉండేరని కలెక్టర్ రాకపోవడంతో ప్రజలు వెనక్కి తిరిగి వెళ్లిపోయారని నాయకులు శాంతి రావు.ధర్మరాజు తెలిపారు. దీన్ని బట్టి చూస్తే ప్రజల్లో ఎంత తిరుగుబాటు ఉందో అర్థమవుతుందని ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుద్దని ప్రజల మేలు కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని వారు స్పష్టం చేశారు.

# కార్మికుల సమ్మె జయప్రదం







**కాకినాడ జులై 9 ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె బుధవారం ప్రత్తిపాడు లో విజయవంతంగా జరిగింది .ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి అల్లూరి సీతారామరాజు సెంటర్ నంది సెంటర్ మీదుగా పాత తహశీల్దార్ కార్యాలయం వరకుర్యాలీ,ప్రభుత్వం కార్యాలయాల్లో సమ్మె చేయించడం జరిగింది. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి అల్లాడి లక్ష్మి ,ఆశా వర్కర్స్ మండల నాయకురాలు కాకి పార్వతి,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు నిట్ల శ్రీను,పంచాయతీ స్వీపర్స్ మండల నాయకుడు పొసపల్లి రమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు తక్షణమే రద్దు చేయాలని ,ఏ రంగంలో పనిచేసిన కార్మికునికి కనీస వేత 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపి,నిధులు పెంచాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఈ సందర్భంగా వారు అన్నారు రాష్ట్రంలో కనీస వేతన చట్టం 2011లోని నిలుపుదల చేశారని అన్నారు .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీములకు నిధులు పెంచ్చాలని అన్నారు.పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని అన్నారు.రాష్ట్ర కేబినెట్ చేసిన10గంటలు పని చేయాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని తదితరులు డిమాండ్లతో ఈ సమ్మె చేయడం జరిగిందని అన్నారు.కార్యక్రమంలో కార్మికులు హేమలత,సత్య,వెంకటలక్ష్మి,వరలక్ష్మి,అనంతరం లక్ష్మీ, లక్ష్మీ, రాజు,పాదాలయ్య,తులసితదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలనపై సంతృప్తిగా ఉన్నాం

తొలిఅడుగులో నేతల ముందు ప్రజల హర్షం

**సారవకోట, జూలై09 ప్రజా జ్యోతి న్యూస్:** కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తిగా ఉన్నామని ప్రజలు టీడీపీ నేతల ముందు సంతోషం వ్యక్తం చేస్తున్నారని సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తిరి వెంకటరమణ అన్నారు. ఏడాదిపాలన పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం స్థానిక శాసనసభ్యులు బగ్గ రమణమూర్తి సూచిన మేరకు "తొలి అడుగు కార్యక్రమం" సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తి'రి వెంకటరమణ ఆధ్వర్యంలో సారవకోట మండలం పద్మాపురం, క్యాలవలస, సత్రం, అలుదు తదితర గ్రామాల్లో ఏడాదిలో జరిగిన సుపరిపాలన గురించి ఇంటింటికీ వెళ్లి టీడీపీ నాయకులు వివరించారు. టీడీపీ నాయకులు చల్ల ఆనందరావు,నక్క తవిటినాయుడు, శిమ్మ రామకృష్ణ,రావాడ జనార్దన్, రావాడ అప్పలనాయుడు, వరుదు రవి కుమార్, జనా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# పదకొండు మంది గుట్కా అమ్మిన బడ్డీ షాపు యజమానులపై జరిమానా విధింపు

**అన్నవరం జులై 9 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఈగల్ డిపార్ట్మెంట్ వారి సూచనలతో కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ గారు వారి సూచనలతో కత్తిపూడి హైస్కూలు మరియు ఎంపీపీ స్కూలు మరియు అన్నవరం హై స్కూల్ కి చుట్టుపక్కల ఉన్న బడ్డీ షాపులను తనిఖీ చేసి నిషేధించబడిన గుట్కాలను సీజ్ చేసి వారికి ప్రకారం 11 మంది షాపు యజమానులకు 200 రూపాయలు చొప్పున ఫైన్ విధించడం జరిగినది ఎవరైనా విద్యాసంస్థలకు చుట్టుపక్కల ఉన్న షాపులలో మధ్యం గానీ నిషేధించబడిన వస్తువులు గాని లేదా పదార్థాలు ఏమైనా అమ్మడం అమ్మిన ఎడల వారిపై చట్టప్రకార చర్యలు తీసుకొనబడును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు ఈగల్ డిపార్ట్మెంట్ వారి సూచనలతో కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ గారు వారి సూచనలతో కత్తిపూడి హైస్కూలు మరియు ఎంపీపీ స్కూలు మరియు అన్నవరం హై స్కూల్ కి చుట్టుపక్కల ఉన్న బడ్డీ షాపులను తనిఖీ చేసి నిషేధించబడిన గుట్కాలను సీజ్ చేసి వారికి ప్రకారం 11 మంది షాపు యజమానులకు 200 రూపాయలు చొప్పున ఫైన్ విధించడం జరిగినది ఎవరైనా విద్యాసంస్థలకు చుట్టుపక్కల ఉన్న షాపులలో మధ్యం గానీ నిషేధించబడిన వస్తువులు గాని లేదా డ్రగ్స్ గాని గంజాయి గాని గుట్కాలు మొదలు మత్తు పదార్థాలు ఏమైనా అమ్మడం అమ్మిన ఎడల వారిపై చట్టప్రకార చర్యలు తీసుకొనబడును



# పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు

-మొదటిపేజీ తరువాయి

మాట్లాడారు. జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు. తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ. 8కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరఫున కిలోకు రూ. 4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ప్రకాశం జిల్లా వైసీపీ నేతలు సైతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేసారని తెలిపారు. 2014-2019 హయాంలో మామిడి రైతులకు 2.50 రూ సబ్సిడీని అందచేసామని, ఈ ఏడాది కూడా ప్రభుత్వం అంతే ఇస్తారని భావించారని కానీ అనూహ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేజీకి 4 రూపాయలు రైతులకు ప్రభుత్వంచే అందచేయాలని నిర్ణయించడం పట్ల రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. జగన్ రెడ్డి ఆత్మ-పరమాత్మ అయినటువంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పల్ప్ ఫ్యాక్టరీలు ఉన్నాయని, ఆయన 12 చొప్పున మామిడి పంట కొనే దమ్ము ధైర్యం ఉందా, లేక జగన్ రెడ్డి ఆయన చేత కొనిపించగలడా అని ప్రశ్నించారు.



పక్కా ప్లాన్ తో మామిడి ట్రాక్టర్లను తెచ్చారు చిత్తూరు జిల్లా వైఎస్ఆర్సిపి సెక్రటరీ ప్రకాశ్ రెడ్డి అనే వ్యక్తికి 25 ఎకరాల మ్యాంగో తోట ఉందని, ఆ పంటను 12 రూపాయల చొప్పున అమ్ముకున్నాడని, ఆయన పథకం ప్రకారమే తింబోజిపాలెం గ్రామానికి చెందిన శేఖర్ రెడ్డి అనే వ్యక్తికి చెందిన 5 ట్రాక్టర్ బండ్లను ఎప్పుడైతే జగన్మోహన్ రెడ్డి కారు సర్వీస్ రోడ్ వైపు ఉన్న మామిడి తోట ముందుకు వచ్చిందో ప్రకాశ్ రెడ్డికి చెందిన తోటలో నుండి 5 ట్రాక్టర్స్ ను రోడ్ మీద పారబోసి విచక్షణారహితంగా పంటను తొక్కుకుంటూ వెళ్లారని తెలిపారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి మామిడి పంటను రోడ్ పై పోసి, తొక్కుకుంటూ వెళ్తూ కనీస బాధ్యత లేకుండా చూస్తూ రాక్షస ఆనందం పొందటం ఆశ్చర్యానికి గురిచేసిందన్నారు.

**పోలీసుల పట్ల గౌరవం లేకుండా వ్యవహరించారు**


జగన్ రెడ్డి పర్యటనకు సంబంధించి ఆంక్షలు విధించిన పోలీసుల పట్ల వైసీపీ నేతలు, కార్యకర్తలు దురుసుగా వ్యవహరించడం చాలా బాధాకరమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ముకుమ్మడిగా వస్తున్న వైసీపీ అభిమానులను అదుపు చేస్తున్న డిఎస్పీ స్థాయి అధికారి చేయిని రపా..... రపా... నరకండి అంటూ వైసీపీ మాజీ ఎమ్మెల్యే కార్యకర్తలను ఆదేశించడం దేనికి సంకేతం అని అన్నారు. జగన్ పర్యటనలో అవాంఛనీయ ఘటనలు జరుగుతాయన్న ముందుచూపుతోనే డ్రోన్ కెమెరాలను ఉపయోగించామని, అందులో భాగంగానే ట్రాక్టర్ల ఉదంతం బయట పడిందన్నారు. వైసీపీ కార్యకర్త ర్యాలీలో వెళ్తుంటే కిందపడిపోయి తలకు గాయాలయ్యాయని, పోలీసులు లాఠీ ఛార్జ్ చేసారంటూ అవాస్తవాలు ప్రచారం చేయడం సమంజసం కాదని అన్నారు.

## ప్రత్తిపాడు వైఎస్ఆర్సీపీ సర్వసభ్య సమావేశం ఈ నెల 12న కిర్లంపూడిలో




**అన్నవరం జూలై 9 ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూలై 12వ తేదీ శనివారం మధ్యాహ్నం కిర్లంపూడిలోని శ్రీ ముద్రగడ పద్మనాభం గారి నివాసం ఆవరణలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సర్వసభ్య సమావేశం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రీజనల్ కోఆర్డినేటర్, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా, పార్లమెంట్ అసెంబ్లీ కోఆర్డినేటర్లు, ఎమ్మెల్సీలు, ఇతర కీలక నేతలు హాజరుకానున్నారు. సమావేశానికి నియోజకవర్గంలోని అన్ని స్థాయిల పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, కౌన్సిలర్లు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, వార్డు సభ్యులు, సోషల్ మీడియా శ్రేణులు తప్పనిసరిగా హాజరుకావాల్సిందిగా ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విజ్ఞప్తి చేశారు.

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు గారు పర్యటన




**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు** రాపా వారి ఒణీ వేడుక లో పాల్గొన్న మురళిరాజు గజమాల తో సత్కరించి ఆహ్వానం పలికిన రాపా నూకరాజు కుటుంబ సభ్యులు ప్రతిపాడుమండలం ధర్మవరం గ్రామానికి చెందిన రాపా నూకరాజు కుమార్తె ఒణీ ఫంక్షన్ వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదిస్తున్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు ,జువ్వల దొరబాబు ,నల్ల వెంకటేష్ ,జువ్వల ముసలయ్య ,రాపా అప్పన్న ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా కాలువకు అనుమతినిచ్చిన క్రిష్ణగిరి తహసిల్దార్ ప్రకాష్ బాబును సస్పెండ్ చేయండి



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) కర్నూల్ జులై 09,** సర్వే నంబర్ 90 కు ఇరిగేషన్ ప్లాన్ మార్క్ కాలువ ఉన్నప్పటికీ బోయ ధనుంజయ్య నా భూమిలో సర్వే నెంబర్ 88/1 88/2 సాగు భూమిలో కాలువ లేకున్నా కాలువకు తహసిల్దార్ అనుమతి ఇచ్చి ఎస్పై గారికి ఇచ్చిన అనుమతి రిపోర్టును రద్దు చేసి నా భూమిలో తీసిన కాలువను పూడ్పించాలని రైతు బోయ ధనుంజయ్య ఆవేదన కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం ఆలంకొండ గ్రామం నందు నివాసం ఉంటున్న అమకతాడు ధనుంజయ్య అను నాకు సంక్రమించిన భూమి సర్వే నెంబర్ 88/1 88/2 విస్తీర్ణం 75 సెట్లు సాగుభూమి ఉన్నది ఈ భూమిని మేము వరి పంట వేసుకొని జీవనం పొందుతున్నాము మా భూమి పక్కన ఉన్న సర్వే నెంబర్ 90 గల వ్యక్తులుకు వారి భూమి సాగు నీరు ద్వారా పంట వేసుకోవడానికి ఇరిగేషన్ ప్లాన్ మార్క్ కాలువ ఉన్నప్పటికీ గొల్ల రామాంజనేయులు గొల్ల రాఘవ గొల్ల రవికుమార్ గొల్ల ముని వీరు అక్రమంగా ఉద్దేశపూర్వకంగా రాజకీయ పలుకుబడితో నేను సాగు చేసుకుంటున్నా నా భూమిలో కాలువ ఉంది అని ప్రస్తుతం ఉన్న క్రిష్ణగిరి ఎమ్మార్వో గారితో రిపోర్ట్ రాయించుకొని ఎస్పై గారికి ఇచ్చి నా భూమిలో దౌర్జన్యంతో నన్ను భయపడిస్తూ కాలువ తీసి నాకు నష్టం కలిగించినారు నా భూమిలో కాలువ లేనప్పటికీ క్రిష్ణగిరి తాసిల్దార్ గారు ఇరిగేషన్ అధికారులతో రిపోర్ట్ తీసుకోకుండా అక్రమంగా ఉద్దేశపూర్వకంగా కాలువ ఇవ్వాలని క్రిష్ణగిరి ఎస్పై గారికి రిపోర్టు రాసి ఇచ్చారు రిపోర్ట్ ఇవ్వడంతో పై తెలిపిన నలుగురు వ్యక్తులు నా భూమిలోకి అక్రమంగా ప్రవేశించి నా అనుమతి లేకుండా కాలువ తీసి నాకు నష్టం కలిగించినారు ఈ విషయం సోమవారం7,7,2025 రోజున పిజిఆర్ఎస్లో కర్నూల్ జాయింట్ కలెక్టర్ గారిని కలిసి అర్జీ ఇచ్చుకున్నాము జాయింట్ కలెక్టర్ గారు తాసిల్దారు గారు ఇచ్చిన రిపోర్టును రద్దుచేసి అక్రమంగా తీసిన కాలువను పూడ్చాలని తాసిల్దార్ గారికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు బాధితులైన ధనుంజయ్య అను నేను తాహల్దార్ గారిని మంగళవారం రోజున నా భూమిలో తీసిన కాల్వ పూడ్పించాలని జాయింట్ కలెక్టర్ గారు మీకు చెప్పారు కదా అని అడిగితే ఇరిగేషన్ అధికారులతో రిపోర్ట్ తీసుకొని మీ భూమిలో తీసిన కాల్వ పూడ్పిస్తామని సమాధానం తెలిపారు ఇరిగేషన్ అధికారులతో రిపోర్ట్ తీసుకోకుండా సర్వే నెంబర్ 90 భూమికి ప్లాన్ మార్కు కాలువ ఉన్నప్పటికీ నా భూమి సర్వేనెంబర్ 88/1 88/2 విస్తీర్ణం 75 సెంట్లు భూమిలో అక్రమంగా ఉద్దేశపూర్వకంగా కుట్రపూరితంగా రాజకీయ పలుకుబడి ఉన్నవారికి తలొగ్గి తహసిల్దార్ కాలువ ఉందని అక్రమ రిపోర్ట్ తయారుచేసి ఎస్పై గారికి ఇచ్చి నా భూమిలో అక్రమంగా పోలీసులను బందోబస్తు పెట్టి కాలువ తీసినారు ఎస్పై గారికి ఇచ్చిన కాలువ రిపోర్టును రద్దుచేసి నా భూమిలో తీసిన కాలువ పూడ్పించి నాకు అన్యాయం చేసిన క్రిష్ణగిరి తాహల్దార్ ప్రకాష్ బాబును జిల్లా కలెక్టర్ గారు సస్పెండ్ చేయాలని కోరడమైనది

## సంకల్పంలో బాగంగా మహిళా భద్రత, నారి శక్తి పై అవగాహన..




**పాతపట్నం జూలై 09 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండలం బోరుభద్ర గ్రామంలో బుధవారం ఎస్ఐ బి.లావణ్య ఆధ్వర్యంలో మహిళా భద్రత నారి శక్తి పై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పైన, ఆన్లైన్ లో గేమ్స్ ఆడటం వలన, రుణాలు తీసుకోవడం వంటివి చేసినట్లయితే ఎన్నో ఇబ్బందులకు గురై జీవితాలను నాశనం చేసుకుంటారని, అలాగే మాయమాటలకు నమ్మి మహిళలు జీవితాలను పాడు చేసుకోవద్దని అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రమాద సమయాలలో ప్రభుత్వం సూచించిన ఫోన్ నెంబర్లను దగ్గర ఉంచుకుని వాటిని వినియోగించుకొని రక్షణ పొందాలని ఈ సందర్భంగా మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బోరబత్త గ్రామ ప్రజలు సర్పంచ్ ప్రతినిధి సవిరిగాన శ్రీను పాల్గొన్నారు

# ప్రమాదకర లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

**భారీగా తరలి వచ్చి సమ్మెలో పాల్గొన్న ఆశా,అంగన్వాడీ కార్యకర్తలు. 4లేబర్ కోడ్స్ రద్దు చేసి రూ. 26000 వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసిన ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు.**







**పోడూరు, జులై 9,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రమాదకర నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని ఆశావర్కర్ల జిల్లా కార్యదర్శి దిగుపాటి జ్యోతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు సంతమార్కెట్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున నినాదాలతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోడూరు మండలం తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ కి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా అంగన్వాడీ మండల కార్యదర్శి జే ఉమాదేవి, ఆశావర్కర్ల జిల్లా కార్యదర్శి డి జ్యోతి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, చంద్రబాబు తీసుకొచ్చిన 10 గంటల లేబర్ పని దినాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సంక్షేమం అమలు చేయాలని కోరారు. దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని, అధిక ధరలు అరికట్టాలని డిమాండ్ చేశారు.విద్యుత్ ఛార్జీలు తగ్గించాలన్నారు. గత 42 రోజుల సమ్మె హామీలను అమలు చేసి గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. స్కీం వర్కర్లు అంగన్వాడి, ఆశా, ఐకెపి యానిమేటర్లు, గ్రామపంచాయతీ, స్కూల్ ఆయాలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్ మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకులు కె వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం మోజేష్, సీఐటీయూ నాయకులు బి వెంకట్రావు, అంగన్వాడీ మండల అధ్యక్షులు ఏ రాజమణి, ఆర్ కుమారి, ఎల్ జగదీశ్వరి, ఆశావర్కర్లమండల అధ్యక్షులు టీ అమ్మాజీ, సాయిలక్ష్మి, పి శ్రీదేవి, గంగాభవాని, అంజలి. తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న అంగన్వాడి, ఆశ కార్యకర్తలు

**కలసపాడు జూలై 9 ప్రజా జ్యోతి.** బుధవారం నాడు స్థానిక మండలంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటుచేసిన, దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ఉపాధి కూలీలు , ఆటో కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ మధురవానికి సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మండల సిపిఎం, మరియు వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు, సగిలి గురయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు మరి ఆశ వర్కర్లకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను మరిచి తుంగలో తొక్కారన్నారు. అంగన్వాడి కేంద్రాలలో కార్యకర్తలకు రెండు యాపులను ఒకే యాప్ లోచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కనీస వేతనం 26 వేలకు పెంచాలన్నారు. అరకొర జీతాలతో ఇబ్బంది పడే కుటుంబాలు చాలా ఉన్నాయని ఇచ్చే జీతం ప్రతి నెల ఐదో తేదీ లోపల ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆశ వర్కర్ల యూనియన్ లీడర్ రాజి మాట్లాడుతూ కరోనా సమయంలో ఆశ వర్కర్లు అందరూ ప్రాణాలకు తెగించి అన్ని గ్రామాలలో తిరిగి సర్వే చేసి క్వా రెంటైన్ కు పంపించి వారి యోగ క్షేమాలను ఎప్పటికప్పుడు తెలియపరుస్తూ వారికి అండగా ఉండమన్నారు. అయితే మాకు కూడా జీతాలు పెంచడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆమె చెప్పారు. అనంతరం సిఐటియు మండల నాయకురాలు మేరీ మాట్లాడుతూ పని భారం రోజురోజు పెరుగుతుంది తప్ప, అంగన్వాడీ కార్యకర్తల కష్టాలను, బాధలను గుర్తించే వారు ఎవరూ లేరని వారు అన్నారు. ప్రస్తుతం సమాజంలో నిత్యవసర ధరలు పెరిగేకొద్దీ ప్రజాజీవనం చాలా కష్టంగా మారిందని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలను అంగనవాడి కార్యకర్తలు కూడా వర్తింపజేయాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# లింగంపర్తి సొసైటీ అధ్యక్షుడిగా జనసేన నేత పెంటకోట మోహన్






**కాకినాడ జూలై 9:ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని లింగంపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్ష పదవి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పెంటకోట మోహన్‌కు కేటాయించడంపై కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా ఏలేశ్వరం మండలంలో జనసేన, టీడీపీ శ్రేణులు భారీ బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పెంటకోట మోహన్‌ను పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అంకితంగా పనిచేస్తానని, రాయితీల ప్రయోజనాలు వారికి సమర్థంగా చేరేలా చర్యలు తీసుకుంటానన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి బాబీ తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జ్యోతుల పెదబాబు, చైర్మన్లు బ్యాంకు రాజు, లక్ష్మణరావు, యువత అధ్యక్షుడు శ్రీధర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఈశ్వరుడు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా, జాతీయస్థాయిలో సార్వత్రిక సమ్మెలో భాగంగా వెల్దుర్తి ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరసన










**( ప్రజా జ్యోతి రిపోర్టర్ ) వెల్దుర్తి జులై 09** ఆటో వర్కర్స్ యూనియన్. ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ . భవన నిర్మాణ కార్మికులు మార్కెట్ హమాలీలు వివిధ సంఘాలు కలిసి.వెల్దుర్తి పంచాయతీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ సర్కిల్ నిరసన తెలియజేసి. అదేవిధంగా పాత బస్టాండ్ సర్కిల్ నుండి ఎమ్మార్వో కార్యాలయం దగ్గరికి ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో గారికి వినపత్రం ఇవ్వడం జరిగింది ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు చాందిని మాట్లాడుతూ ఈరోజు కేంద్రాల్లో రాష్ట్రంలో జరుగుతున్న సార్వత్రిక సమ్మె భాగంగా మా డిమాండ్లు కనీస వేతనం 26,000 ఇవ్వాలి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి 8 గంటల పని విధానం అమలు చేయాలి కార్మిక కష్టాలకు అనుకూలంగా ఉన్న 44 లేబర్ కోడ్ లను ప్రైవేటు వ్యక్తులకు అనుకూలంగా 4 లేబర్ కోడ్ అమలు చేయడం జరిగింది తిరిగి 44 లేబర్ కోడ్ గా అమలు చేయాలని ఆటో వర్కర్ సంక్షేమ బోర్డు భవన నిర్మాణ కార్మికులకు పెండింగ్ ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని మొదలగు ఆశాలపై ఈరోజు దేశవ్యాప్తంగా జాతీయ సమ్మె అన్ని కార్మిక సంఘాలు పోరాడుతున్నాయి ఏఐటియుసి అధ్యక్షుడు బి మాధవస్వామి మాట్లాడుతూ మా కార్మిక కర్షక న్యాయమైన డిమాండ్ కోసం గల్లీ నుంచి ఢిల్లీ దాకా పోరాడుతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పట్టణ కార్యదర్శి గిరి. సీనియర్ నాయకుడు కోకిల నాగరాజు.ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు సుజాత సంధ్య క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల టీచర్స్ అండ్ హెల్పర్స్. . భవన నిర్మాణ జిల్లా అధ్యక్షుడు జి నాగమద్దయ్య. చంద్రశేఖర అప్ప సుధాకర్ బలరాం యూనియన్ నాయకులు అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ స్టాండ్ లో ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# అన్నవరంలో ఏడాది సూపరిపాలనలో తొలి అడుగు

మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం జగన్ విద్వాంసకర పాలన అంతమొందించిన యావత్తు ప్రజానికం సుపరిపాలన కోసం చంద్రబాబు నేతృత్వంలోని కూ టమి ప్రభుత్వానికి పట్టాభిషేకం చేశారు ఇదే స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజా ఆకాంక్షలు నెరవేర్చడంలో ఎక్కడ వెనకడుగు వేయలేదు అభివృద్ధి సంక్షేమం జోడేడ్లుగా సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు వేసింది మరోవైపు స్వర్ణాంధ్ర 2047 విజన్ తో ప్రణాళిక యుతంగా వడివడి అడుగులు వేస్తుంది ఏడాది సూపర్ పాలనంత జనరంజకమే అభివృద్ధి సంక్షేమమే సూపర్ పాలన తొలి అడుగు నినాదంతో ఇంటింటికి కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ బొమ్మిడి సత్తిబాబు. వీర్ల సూరిబాబు కూటమి శ్రేణులను సంయుక్తం చేశారు చేసింది చెబుతూ చేయబోయే కార్యక్రమాలను వివరిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో శుభారంభం చేయనున్నారు ఈ నేపథ్యంలో ఇవాళ ఎస్సీ కాలనీలో బూత్ నెంబర్ 178.179 వార్డులలో తిరుగుచు సుమారు 50 ఇండ్లుకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు అదే సందర్భంలో ఆయా కుటుంబాలు ప్రభుత్వపరంగా ఆశిస్తున్న సహాయాన్ని యాప్ లో ఆఫ్ లోడ్ చేయాలని ఇది అందరూ బాధ్యత ఔషజాలాలకు తావు లేకుండా సమర్ధవంతంగా డేటాను అప్లోడ్ చేయాలన్నారు ఈ కార్యక్రమంలో రజాల చిట్టిబాబు పలివెల సతీష్ మద్దు వీరబాబు గంపల అన్నవరం రాయవరపు శ్రీను కందిపల్లి నేరిబాబు బూత్ కన్వీనర్లు అన్నవరం తెలుగుదేశం పార్టీ కూ టమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




## రైతులు ఆదాయ వనరులను పెంపొందించుకోవాలి

**సన్నా, చిన్నకారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు**

**టి.ఎన్. టి.యు.సి జిల్లా అద్యక్షులు గాడు నారాయణ రావు**





**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** ఉపాధి హామీ ఇచ్చారు కింద రాయితీని పొంది ఆదాయ వనరులను పెంపొందించుకునేలా ప్రతీ రైతు పాటుపడాలని టి.ఎన్. టి.యు.సి జిల్లా అద్యక్షులు గాడు నారాయణ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నా చిన్నకారు రైతులకు మేలు చేసే విధంగా ఆదాయ వచ్చే విధంగా పర్యావరణం కి మొక్కల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా పొందూరు మండలం కేశవ దాస్ పురం మాజీ సర్పంచ్ గాడు నారాయణ రావు మొక్కలు నాటడం ఆధ్వర్యంలో చేపట్టారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే రాయితీ సంక్షేమ పథకాలు వినియోగించుకొని రైతు కుటుంబాలు ఆనందంగా ఉండాలని ఆయన కోరారు . కేశవ దాసుపురం గ్రామంలో మొక్కలు నాటాలనే రైతులు వారి యొక్క పొలములో కానీ గట్టులలో గాని మొక్కలు నాటి పర్యావరణ పర్యావరణకు కృషి చేయాలన్నారు. మొక్కలు పెంచడం ద్వారా భావితరాలకు ఆహ్లాదకరమైన ,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడానికి దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ రైతులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

## సంగుపాలెంలో ఇంటింటికీ ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల జూలై 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం కింద బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు బుధవారం పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో ఇంటింటికీ సందర్శించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ పథకాల అమలును వివరించిన ఆయన.. ప్రతి ఇంటికీ అభివృద్ధి పరిమళం చేరేలా చూస్తామన్నారు. ఈ సందర్భంగా కరపత్రాలను ప్రజలకు అందజేసిన ఎమ్మెల్యే.. సమస్యల పరిష్కారానికి అధికారులు, నాయకులకు తక్షణ సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెయార్డు చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షుడు అష్ఫల్, గ్రామ అధ్యక్షుడు కగియాల వర ప్రసాదరావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ వెంకటపతిరాజు, సీనియర్ నాయకులు లోకయ్య, గ్లోరి యానెట్, టీడీపీ నాయకులు, బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.


## మంత్రి నారా లోకేష్ ను కలిసిన పిన్నింటి వెంకట భానోజీ నాయుడు



**రణస్థలం , ప్రజా జ్యోతి న్యూస్ :** విద్యా శాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా భావితరాలకు మార్గదర్శకం చూపుతూ ఆంధ్రప్రదేశ్లో ఒక మంచి విద్యా వ్యవస్థను అందిస్తున్న విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం భానోజీ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న తల్లికి వందనం పథకం తల్లిదండ్రులలో ఆనందం, పిల్లలలో విద్య పట్ల ఆసక్తి కలిగేలా చేసిందన్నారు. వీటితో పాటు ఉపాధ్యాయుల్లో ఉత్తేజం కలుగజేస్తున్నాయని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్క నాయకుడు ,కార్యకర్త కృషి చేయాలని నారా లోకేష్ ఈ సందర్భంగా దిశా నిర్దేశం చేశారు. ప్రతీ పంచాయతీలో పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని సూచించారు

## ధర్మవరం గ్రామంలో మురళిరాజు గారి సందడి

**ఒణీ వేడుకలో గజమాలలతో ఘన సత్కారం**



**కాకినాడ జూలై 9 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ధర్మవరం గ్రామంలో నిర్వహించిన రాపా వారి ఒణీ వేడుకలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించిన మురళిరాజు ని రాపా నూకరాజు కుటుంబ సభ్యులు గజమాలలతో సత్కరించి ఆత్మీయంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో కోలా తాతబాబు, జువ్వల దొరబాబు, నల్ల వెంకటేష్, జువ్వల ముసలయ్య, రాపా అప్పన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో వ్యతిరేక సమ్మె



**( ప్రజా జ్యోతి రిపోర్టర్ )వెల్దుర్తి జులై 09** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా, జాతీయస్థాయిలో జరుగుతున్నటు వంటి సార్వత్రిక సమ్మెలో భాగంగా వెల్దుర్తి నందు సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బి కే యం యు)ఆధ్వర్యంలో వెల్దుర్తి మండలం లోని బోయినపల్లి గ్రామంలో కూలీ రైతులతో మాట్లాడుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి కృష్ణ. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు.సిపిఐ నాయకులు శివ గ్రామ రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు

# కార్మిక వర్గాన్ని కార్పొరేట్ల కారా? నాల్లో బానిసలుగా మార్చే నల్ల చట్టాలను తక్షణమే రద్దు చేయాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్**

**వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టే విధంగా చట్టాలు చేస్తున్న బిజెపికి భవిష్యత్తులో తగిన గుణపాఠం చెబుతాం – సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ హెచ్చరిక**

**దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా నెల్లూరు రోడ్డులోని మూడు రోడ్ల కూడలి నందు నిరసన చేపట్టిన లిబరేషన్ పార్టీ.**

**బద్వేల్ జూలై 9 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు కారు చౌకగా అమ్ముతూ, కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ రైతాంగ వ్యవసాయ రంగాలలో నల్ల చట్టాలను తీసుకొచ్చి సంక్షోభంలో పడేస్తున్న కేంద్ర ప్రభుత్వ బిజెపి నిరంకుశ వైఖరికి నిరసనగా కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని మూడు రోడ్ల సర్కిల్ నందు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మరియు ఏఐసీసీటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు సంగటి చంద్రశేఖర్, ఏఐసీసీటియు జిల్లా నాయకులు చంద్రమోహన్ రాజులు మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటినుండి నియంతృత్వాన్ని నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నదని, కార్మికులు ఎన్నో ఏళ్ల కిందటే స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 40 కి పైగా కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా కుదించి కార్పొరేట్ల కారా?నాలలో బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని, అలాగే రైతాంగ, వ్యవసాయ రంగాలలో నల్ల చట్టాలను చేస్తూ ఆయా రంగాలను సంక్షోభంలోకి నెట్టివేస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను రూపొందిస్తున్నదని, లక్షల కోట్ల విలువ చేసే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఉద్దేశపూర్వకంగా వాటిని నష్టాల్లోకి నెట్టివేస్తూ, ఆ నష్టాలను సాకుగా చూపి కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని వారు ఘాటుగా విమర్శించారు. ఈ విషయాలను ప్రజలు గమనించకుండా ఉండేందుకు ఏదో ఒక రూపంలో అలజడలు సృష్టిస్తూ ప్రజల దృష్టిని మరల ప్రయత్నం చేస్తున్నదని వారు విమర్శించారు. తక్షణమే బిజెపి ప్రభుత్వం తాము చేస్తున్న నల్ల చట్టాలను రద్దుచేసి ప్రభుత్వ రంగ సంస్థలకు సరిపడా నిధులు కేటాయించి, కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని




విధానాన్ని కొనసాగించి సుప్రీంకోర్టు ఉత్తర్వు మేరకు సమాన పనికి సమాన వేతనం కనీసం 26,000 ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బిజెపి ప్రభుత్వానికి భవిష్యత్తులో ప్రజలు కార్మికులు రైతులు కర్షకులు తగిన గుణపాఠం చెబుతారని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కే జకరయ్య, రామరాజు, ఏఐసీసీటియు నియోజకవర్గ నాయకులు చిలమకూరు నారాయణ, పార్టీ ప్రజా సంఘాల నియోజకవర్గ నాయకులు కే బాబు, జయరామరాజు, జైపాల్,గంటా బాషా, పాండు, ఈశ్వర్, చెన్నయ్య, నరసింహ, మున్నా, రమణయ్య, దేవదానం, చంద్రయ్య, గురప్ప, శాంసన్, నడిపయ్య, పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతి నిర్మాణ స్ఫూర్తితో తుడా ను అభివృద్ధి చేస్తున్నాము..

**తుడా పరిధిలో ప్రతి గ్రామానికి రోడ్లు, త్రాగునిరు, డ్రైన్స్ అందిస్తాం.. గత పాలకులు తుడాను భ్రష్టుపట్టించారు..**

**లేవుట్స్ అనుమతులు సరళతారం చేస్తున్నాము..**

**అక్రమ లేవుట్ లు, అనుమతులు లేని భవన నిర్మాణాలు పంచాయితీ కార్యదర్శులు గుర్తుంచాలి..**

**సమాజ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శులది కీలకపాత్ర..**

**తుడా చైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..**

**జూలై 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబులు అహర్నిశలు శ్రమిస్తున్నారని వారి శ్రమలో భాగం పంచుకోవాలన్న సంకల్పంతో తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టి తుడా పరిధిలో ప్రజలకు కావలసిన మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తూ రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నానని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తుడా చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత తుడా పరిధిలో లేవుట్ అప్రూవల్, భవన నిర్మాణాల అనుమతులు, అమలు తదితర అంశాల పై గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర చరిత్రలో మొదటిసారి 4 మున్సిపాలిటీలు, 9 నియోజకవర్గాలు, 39 మండలాల ఎంపిడిఓ లు , 1100 పైగా గ్రామపంచాయతీల కార్యదర్శులకు అవగాహన సదస్సు బుధవారం తిరుపతిలోని కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ చైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, జిల్లా ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ సురేష్ నాయుడు, మున్సిపల్ డిప్యూటీ సిటీ ప్లానర్ మహబూబ్ ఖాన్,తుడా సెక్రటరీ శ్రీకాంత్, తదితరులు హాజరయ్యారు. ఈ



సందర్భంగా తుడా సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవీ కుమారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పంచాయతీ పరిధిలో కార్యదర్శులు అక్రమ లేఅవుట్లు ఎలా గుర్తించాలి, ఎలా అనుమతులు ఇవ్వాలి. భవన నిర్మాణాల అనుమతులు తదితర అంశాలను కులం కుశంగా వివరించారు. అదేవిధంగా పంచాయితీ కార్యదర్శుల అనుమానలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మెన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి నగరానికి శ్రీవారి దర్శనర్థం ప్రతిరోజూ లక్షలాదిమంది ప్రజలు వస్తున్నారని వారు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రశాంతంగా దైవదర్శనం చేసుకొని సంతోషంగా తిరిగి వెళ్ళేవిధంగా అన్ని సౌకర్యాలు తుడా కల్పిస్తుందని స్పష్టం చేశారు. %జ=ణూ% పరిధిలో రాజధాని అమరావతి నిర్మాణం సరవెగంగా జరుగుతోంది దానిని స్ఫూర్తిగా తీసుకోని తుడా పరిధిలో అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మంత్రి లోకేష్ గారు కట్టపడుతున్నారని వారి కష్టంలో భాగం కావాలన్న సంకల్పంతో తుడా అభివృద్ధికి కష్టపడుతున్నామన్నారు. గత పాలకులు తుడాను భ్రష్టుపట్టించారాని మండిపడ్డారు. తాను




తుడా ఛైర్మెన్ అయ్యాక తుడా ను గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. తుడా పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో ప్రజలకు అవసరమైన త్రాగునీరు,రోడ్లు, డ్రైన్లు, కరెంటు సౌకర్యం ఏర్పాటు చేయడానికి తుడా కృషి చేస్తుందని చెప్పారు. అక్రమ లేవుట్స్ వలన క్రైమ్ రేటు పెరుగుతోందని, ప్రజలు అక్రమ లేఔట్స్ లో స్థలాలు కొని ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శులు లేవుట్, భవన నిర్మాణాల అనుమతులు వాటి అమలు, తుడా నియమ నిబంధనలు తెలుసుకొని తుడా అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. గ్రామపంచాయతీలు, మండలాలు,జిల్లాల అభివృద్ధిలో గ్రామపంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని వారి హోదాకు ఎలాంటి భంగం కలగకుండా చూసుకుంటామన్నారు. తుడా వైస్ చైర్మన్ శుభం బన్సల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమైనదని ప్రభుత్వ జీవోలను క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని అమలు చేయాలని కోరారు. తుడా కు అదే విధంగా పంచాయతీ కార్యదర్శుల మధ్య ఉన్న కమ్యూనికేషన్ గ్యాప్ ను పూరిస్తామని చెప్పారు. తుడా భివృద్ధికి పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని కోరారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కదం తొక్కిన కార్మికులు.

**కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి. కార్మిక హక్కులను హరిస్తే సహించం.**

**దేశవ్యాప్త సమ్మెలో పట్టణంలో భారీ కార్మిక ప్రదర్శన.**

**బద్వేల్ జూలై 9 (ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం నాడు కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీ నుండి ప్రదర్శనగా రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కార్యాలయం వరకు నిర్వహించి మహా ధర్నా చేపట్టి అనంతరం ఆర్డిఓ కార్యాలయ ఏ ఓ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శులు కె.శ్రీనివాసులు, కె.నాగేంద్రబాబు లు సంయుక్తంగా మాట్లాడుతూ స్వతంత్ర పూర్వం బ్రిటిష్ వారితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, పనిగంటలను పెంచే నిర్ణయాన్ని ఉపసంహరించుకొని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలను విరమించుకోవాలని,9 సంవత్సరాలుగా సమావేశం కానీ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ ను వెంటనే సమావేశ పరచాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, కాంట్రాక్ట్- అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఆప్కాస్ సంస్థను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించే చర్యలను విడనాడాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా



గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని, అసంఘటితరంగా కార్మికులకు శాశ్వత సమగ్ర చట్టం రూపొందించాలని, గ్రామీణ ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో కూడా విస్తరింప చేయాలని, భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్ లను సత్వరమే పరిష్కరించాలని, రాష్ట్రంలో 12వ వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని ఆలోపు మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ పెన్షన్ స్కీమ్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, రైతులు పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సుల మేరకు గిట్టుబాటు ధర కల్పించాలని తదితర సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దేశవ్యాప్త సమ్మెతో నైనా కనువిప్పు కలిగి కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు. లేనిపక్షంలో రాబోవు కాలంలో దీర్ఘకాలిక సమ్మె పోరాటాలు నిర్వహించవలసి వస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను




హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పులి శాంప్రవీణ్, ఇరుపోతు ఓబులేసు, మున్సిపల్ యూనియన్ నాయకులు శివకుమార్, హరి, శ్రీనివాసులు, అంగన్వాడి యూనియన్ నాయకులు సుభాషిణి, సత్యవతి,జయప్రద,కళావతి, శోభ, ఎలక్ట్రిసిటీ యూనియన్ నాయకులు కొండయ్య, హమాలీ యూనియన్ నాయకులు ఓబయ్య, జయరాములు, బిల్డింగు యూనియన్ నాయకులు రాయప్ప, డివైఎఫ్ఐ నాయకులు చిన్ని,షరీఫ్, ఆదిల్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేష్, నాయకులు జయరాజు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జకరయ్య, వికలాంగుల సంఘం నాయకులు మూరా ప్రసాద్, వెంకటపతి, ఐద్వా మహిళా సంఘం నాయకురాళ్లు మోక్షమ్మ, కైరూన్ బీ, అనంతమ్మ,బాలమ్మ పెద్ద సంఖ్యలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్న పాలకొల్లు ఎల్ఐసి ఉద్యోగులు.




**పాలకొల్లు. ప్రజాజ్యోతి(కొట్టి రామం) జూలై 9.** కార్మిక హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం పాలకొల్లు శాఖ ఆధ్వర్యంలో జరిగిన సమ్మెలో పాలకొల్లు ఎల్ఐసి కార్యాలయ ఉద్యోగులు పూర్తిస్థాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా యల్ ఐ సి కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన సభలో పాలకొల్లు ఎల్ఐసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సి హెచ్ మురళీకృష్ణ మాట్లాడుతూ కార్మికుల హక్కులను హరించి వేసే నాలుగు కొత్త కార్మిక చట్టాలను తక్షణమే రద్దు చేసి కార్మిక చట్టాల సవరణను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సంఘ కార్యదర్శి కె సురేంద్రన్ మాట్లాడుతూ విదేశీ ప్రత్యక్ష పెట్టబడులను 100 శాతానికి పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.. పెన్షనర్ల సంఘం నాయకులు వై నరసింహారావు మాట్లాడుతూ ఎల్ఐసి, ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి ఏజెంట్ల సంఘం నాయకులు నాళం బాపిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యోగులు, ఏజెంట్లు చేసే పోరాటాలకు తమ సంఘము తరపున మద్దతును తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఉద్యోగులు ఏజెంట్లు, విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్ల కు రామరాజు అభినందన పురస్కారం ప్రదానం.



**కొత్తూరు జులై 9 ప్రజా జ్యోతి న్యూస్..** 2025లో నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 13,780 సాధించిన లోతుగెడ్డ తన్మయి కు, నీట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ 18,635 సాధించిన శివాల తనుషా కు, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో, శ్రీ వెంకట సాయి జూనియర్ కళాశాల కొత్తూరులో ఎల్. రామచంద్ర నాయుడు అధ్యక్షతన, రామరాజు అభినందన పురస్కారం ప్రదానం చేయడమైనది. ఎద్దు సుందర నారాయణ నాయుడు వరహాలమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ఎద్దు గోపాల దాసు నాయుడు జ్ఞాపికలు బహుకరించారు. అనంతరం ర్యాంకర్ల తల్లిదండ్రులైన లోతు గెడ్డ కృష్ణారావు ఇందిరాబాల దంపతులకు, శివ్వాల కవిత కి సన్మానం చేయడమైనది.ముఖ్య అతిథులుగా రిటైర్డ్ గ్రేడ్ వన్ ప్రధానోపాధ్యాయులు ఎద్దు గోపాల దాసునాయుడు, కొత్తూరు సి.హెచ్.సి. సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ ధర్మాన కిషోర్ హాజరయ్యారు.ఆయన మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి, సేవాభావముతో, పేద ప్రజలకు సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కె. నారాయణ రావు, ఎ. శ్రీధర్, కాలేజీ విద్యార్థులు, ఉపన్యాసికులు పాల్గొన్నారు.


## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం కాకుండా చూడండి

**గుంతకల్లు డిఎస్పి ఆమదాల శ్రీనివాస్**



**గుంతకల్లు జూలై 9 (ప్రజా జ్యోతి):** బుధవారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుంతకల్లు డిఎస్పీ కార్యాలయం నందు డిఎస్పి ఆముదాల శ్రీనివాస్‌తో సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు డిఎస్పీ శ్రీనివాస్ మాట్లాడుతూ అనవసరంగా కొద్దిమంది తప్పుడు కేసులలో ఇరికించ డానికి పూనుకోవడం వల్ల అమాయకుల జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయని క్షేత్రస్థాయి నుండి వాస్తవ బాధితులకు న్యాయం చేస్తూ వారికి పరిహారం అందేలా కృషి చేస్తూ అనవసర తప్పుడు కేసులు నమోదు కానివ్వ కుండా అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత ఎస్సీ ఎస్టీ విజిలెన్స్అండ్ మానిట రింగ్ కమిటీపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జనవిజ్ఞాన వేదిక డాక్టర్ హరి ప్రసాద్ యాదవ్,సాకే గోవిందు,కావలి మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు



**ప్రజా జ్యోతి ఆలూరు/హొళగుందా** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని మన ప్రియతమా నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు. నారాచంద్రబాబు నాయుడు గారి ఆదేశా అనుసారం ఆలూరు నియోజకవర్గం హొళగుందా మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వినర్ తిప్పయ్య గారి అధ్యక్షతన ఈ కార్యక్రమం నకు ప్రత్యేక పర్శిలకులు గా ఎంపీ. బస్తిపాటి నాగరాజు గారు. జిల్లా అధ్యక్షులు. పాలకుర్తి తిక్కారెడ్డి గారు. . జోనల్ చేర్మెన్ పూల నాగరాజు గార్ల ప్రత్యేక గేస్ట్ గా వచ్చిన అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకట శివ యాదవ్ గారు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చేర్మెన్ కప్పట్రాళ్ల భోజమ్మ గార్ల ఆధ్వర్యంలో హొళగుందా మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలో అమలు చేసినటువంటి సంక్షేమ పథకాలను మరియు రాష్ట్రంలో చేసే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని అప్పటికప్పుడు పరిష్కారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో అధికారులు మరియు తెలుగు దేశం పార్టీ నాయకులు, క్లస్టర్ యూనిటీ బూత్ ఇంచార్జి లు కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు ఆయా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని విజవంతం చేశారు

# సమాజ సేవలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర కీలకం

పత్రికా ప్రకటన రోప్స్, సాయిల్ గ్రీన్, ఎన్.వై.కే.సంస్థలు గిరిజనులకు అండగా నిలవడం అభినందనీయం
పేదల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేస్తోంది
చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**జూలై 9 చిత్తూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సమాజ సేవలో స్వచ్ఛంద సేవా సంస్థల పాత్ర చాలా కీలకమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఈ నేపథ్యంలో జాతీయ, అంతర్జాతీయ సంస్థలైన రోప్స్, సాయిల్ గ్రీన్, ఎన్.వై.కే.సంస్థలు గిరిజనులకు అండగా నిలవడం అభినందనీయన్నారాయన. జాతీయ, అంతర్జాతీయ సంస్థలైన రోప్స్, సాయిల్ గ్రీన్, ఎన్.వై.కే.సంస్థల నేతృత్వంలో.., బుధవారం పూతలపట్టు నియోజకవర్గం, బంగారు పాళెం మండలం, మొగిలి వారి పల్లి గ్రామం, జయంతి ఎస్.టి కాలనీలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకు ముందు జయంతి యస్.టి.కాలనీకి చేరుకున్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు బంగారు పాళెం మండలం టీడీపీ సీనియర్ నేత జయప్రకాష్, తెలుగు దేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, బంగారు పాళెం మండలాధ్యక్షుడు ధరణి, రోప్స్ ప్రోగ్రాం డైరెక్టర్ డాక్టర్ శ్రీలత, జపాన్ కు చెందిన ఎన్.వై.కే సంస్థ సభ్యులు, స్థానిక టిడిపి శ్రేణులు, ప్రజలు ఘన స్వాగతం పలికారు. అతిథుల జ్యోతి ప్రజ్వలనతో సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఎన్నో ఏళ్లుగా వెట్టిచాకిరిలో మగ్గి విముక్తి పొందిన ఎస్టీ కార్మికులకు చిత్తూరు పార్లమెంటు సభ్యులు విముక్తి పత్రాలను అందజేశారు. అలాగే స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులతో కలిసి వారికి బియ్యాన్ని, నిత్యవసరాలను పంపిణీ చేశారు. వారితోపాటు గిరిజన విద్యార్థులు, ప్రజలకు బియ్యం, దుస్తులు, పుస్తకాలు, దుప్పట్లును అందజేశారు. గిరిజనుల దుస్థితిని గుర్తించి, వారికి బాసటగా నిలిచిన జాతీయ, అంతర్జాతీయ సంస్థలైన రోప్స్, సాయిల్ గ్రీన్, ఎన్.వై.కే.సంస్థల సేవా నిరతిని ఈ సందర్భంగా చిత్తూరు



ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ప్రశంసించారు. సామాజిక సేవే పరమావధిగా పనిచేస్తున్న ఇలాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజానికి అవసరమన్నారు. కూటమి ప్రభుత్వం కూడా ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తుందని ఆయన తెలిపారు. మరి ముఖ్యంగా గిరిజన ప్రజలకు సూపర్ సిక్స్ పథకాలను చేరువ చేసి వారి జీవితాలలో వెలుగులు నింపుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సునీల్ చౌదరి, స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాటిభట్ల శేఖర్ బాబు, రోప్స్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను హరిస్తే సహించం

మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గుంతకల్లులో సమ్మె ర్యాలీ

**గుంతకల్లు జూలై 9 (ప్రజాజ్యోతి):** కార్మిక హక్కులను హర్షిస్తే సహించేది లేదని దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా బుధవారం గుంతక ల్లు లో ఏ ఐ టి యూ సీ,ఐ ఎఫ్ టీ యు,ఎల్ ఐ సి,పోస్టల్, బ్యాంక్,యూనియన్ నాయకు లు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి ఎన్ టి ఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ కీ సీపీఐ, సీపీఐ ఎం ఎల్ న్యూ డెమక్రసీ, వైయస్సార్సీపి కార్మిక సంఘం పార్టీలు మద్దతు తెలడం జరిగింది.ఈ ర్యాలీ కీ ఏఐటి యూసీ మండల కార్యదర్శి ఈశ్వరయ్య ఐ ఎఫ్ టీ యు అధ్యక్షుడు రామాంజినేయు లు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులు గా ఐ ఎఫ్ టీ యు జిల్లా కార్యదర్శి బీ సురేష్, హమాలీ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి మహేష్,ఎల్ ఐ సీ యూనియ న్ నాయకు లు భానుతేజ, పాల్గొని ప్రసంగించారు.ఈ సమ్మె కు సీపీ ఐ నియోజక వర్గం కార్యదర్శి వీరభద్ర స్వామి,సీపీఐ పట్టణ గ్రామీణ కార్యదర్శిలు గోపినాథ్,రాము, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ ఎం డీ గౌస్ మద్దతు తెలిపి ప్రసంగించడం జరిగింది.ఏ ఐ టి యు సి అధ్యక్షుడు టీ సురేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్,రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్,ఐ ఎన్ టీ సి నాయకులు రామాంజినేయు లు,ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ యూనియన్ డివిజనల్ నాయకులు మహబూబ్ బాషా సెక్రెటరీ అక్బర్,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షు లు కొండయ్య,ఆర్ఎంఎస్ పోస్టల్ యూనియన్ నాయకు లు పురుషోత్తం కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో దాదాపు 50 కోట్ల మంది కార్మికులు పాల్గొన్నారు.ప్రధా నంగా 44 చట్టాలను నాలుగు కోడ్లు గా మార్చి కార్మికులపై ఉక్కు పాదం మోపబోతోంది కేంద్ర ప్రభుత్వం ఆదాని అంబా నీలకు దాసోహమై ఈరోజు వారు చెప్పిన విధంగా పాలన కొనసాగుతోంది అందుకే ఎని మిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 10 గంటల పని విధానాన్ని కొనసాగించాలని ప్రయత్నం చేస్తోంది కేంద్ర ప్రభుత్వం అలాగే ప్రభుత్వ రంగ సంస్థలు బీఎస్ఎన్ఎల్ పోస్టల్ డిపార్ట్మెంట్ బ్యాంకింగ్ ఎయిర్వేస్ మరియు ఎల్ఐసి తదితర ప్రభుత్వ సంస్థలన్ని టిని కార్పోరేట్ శక్తులు చేతిలో ఇవ్వాలనే ప్రయత్నం చేస్తోంది కేంద్ర



ప్రభుత్వం .దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ,అలాగే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం ఇవ్వాలని,అలాగే స్కీమ్ వర్కర్స్ ను ఉద్యోగులు గా గుర్తించాలని వారికి సమాన పనికీ సమాన వేతనం ఇవ్వాల ని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు.సమ్మెకు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరు కి విజయవంతం చేసిన ధన్యవాదాలు తెలిపా రు.ఈ కార్యక్రమంలో ఏఐటి యూ సీ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి, జిలాన్,సత్తార్ ఏఐటి యూ సీ మండల ట్రెజరర్ చిదంబరం, దాసరి శ్రీనివాసులు,ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు వినోద్, రోహిత్,సోమన్న,రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు ను రద్దు చేసేంతవరకు పోరాటం.

**ప్రజా జ్యోతి పత్తికొండ** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్లు ను రద్దు చేసేంతవరకు పోరాటం కొనసాగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. రామచంద్రయ్య అన్నారు. బుధవారం దేశవ్యాప్తంగా 22వ సార్వత్రిక సమ్మె భాగంగా పత్తికొండ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి సిఐటియు, ఏఐటియుసి, ట్రేడ్ యూనియన్, ప్రజాసంఘాలు నాయకులు, కార్యకర్తలు లేబర్ కోడ్లు రద్దు చేయాలి అంటూ నినాదంతో నాలుగు స్తంభాల మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి గోపాల్ ,ఎఐటియుసి రంగన్న అధ్యక్షతన బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ కార్మికులను, ప్రజానీకాన్ని మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తే సహించేది లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కోసం తీసుకొచ్చిన నూతన 4 లేబర్ కోడ్లు ను రద్దుచేసి పోరాడి సాధించుకున్న 44 లేబర్ కోడ్లు ను కొనసాగించేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. 8 గంటల పని విధానం కోసం బదులుగా 10 గంటలు పెంచడం దుర్మార్గం చర్య అన్నారు.అంగన్వాడి టీచర్లకు కనీస వేతనం ,ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని



డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర రావాలంటే స్వామినాథ మిషన్ సిఫారసు ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మోసం చేస్తే ప్రభుత్వాలకు పుట్టగతులు ఉండవని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్మిక హక్కులను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో కార్మికులు, కర్షకులు, రైతులు, ప్రజా సంఘాలు ,ట్రేడ్ యూనియన్లు కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశ్వర్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి రాజా సాహెబ్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్ కృష్ణ, సిపిఎం మండల కమిటీ సభ్యులు దస్తగిరి, రంగారెడ్డి,



గంగన్న, సిఐటియు నాయకులు ఎం .రవిచంద్ర, ప్రభాకర్, రామాంజనేయులు, హమాలి నాయకులు రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నరసన్న ,బురుజులు, సిఐటియు అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు దుర్గా, భూమా, నాగేంద్ర, మంజు, డివైఎఫ్ఐ నాయకులు దుగ్గెన్న, అలిపిర, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు మోహన్, వలి ,ఐకెపి రామాంజనేయులు, ఏఐటియుసి మండల కమిటీ సభ్యులు నెత్తికంటయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రామాంజనేయులు,ఆశా వర్కర్లు పావని, స్వాతి, అంగన్వాడి వర్కర్స్ నాయకులు అశ్వద్ధామమ్మ, సోమేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# వంకదార్ ప్రదీప్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**గుంతకల్లు జూలై 9 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు మండలంలోని నరసాపురం గ్రామం జడ్పీ పాఠశాల నందు పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు వంకదార్ ప్రదీప్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా సుమారు 20 వేల రూపాయల విలువగల స్టడీ మెటీరియల్ వంకదార ప్రదీప్ కుమార్ తన సొంత నిధులతో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ రోటరీ ను ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో పాఠశాలలో బెంచిలు, వాటర్ ట్యాంకులు, వాషింగ్ స్కూల్ మరియు హ్యాపీ స్కూల్లో భాగంగా రోటరీ క్లబ్ వారు చేసిన సేవలను కొనియాడారు.అనంతరం రోటరీ క్లబ్ సెక్రటరీ రవికుమార్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదవాలని ధైర్యంగా ఉండాలని మీకు ఎటువంటి సమస్య ఉన్న తల్లిదండ్రులతో ఉపాధ్యాయులతో చర్చించవలసిందిగా కోరారు. అనంతరం రోటరీ యన్ రియల్ గుప్తా విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సుదీర్ కార్వా, సెక్రెటరీ రవికుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ మరియు టిఆర్ఎస్ చైర్మన్ పంకదారు ప్రదీప్ కుమార్, రోటరీ సెంట్రల్



కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు రామాంజనే యులు, మెంబర్షిప్ చైర్మన్ పిఎల్ గుప్తా, మరియు పాఠశాల ఉపాధ్యాయురాలు మరియమ్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ వైస్ ఛాన్సర్ కాన్ఫరెన్స్లో పాల్గొన్న ఎన్.ఎస్.యు వి.సి ప్రొ.జి.ఎస్.ఆర్ కృష్ణమూర్తి




**జూలై 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** భారతదేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సర్ కాన్ఫరెన్స్ నిన్న ఈరోజు కర్ణాటకలోని ముద్దెనహళ్లి, సత్యసాయి గ్రామ, సత్యసాయి ప్రేమామృతం ఆడిటోరియం నందు నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయాల అభివృద్ధికి వైస్ ఛాన్సలర్స్ చేయవలసినటువంటి కార్యక్రమాలు, ఏ విధంగా విద్యా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లాలీ, రీసెర్చ్ ఇన్నోవేషన్ హబ్ గా విశ్వవిద్యాలయాలను మరింత బలోపేతం చేయాలని, భారతదేశాన్ని విశ్వగురువుగా స్థాపించడమే లక్ష్యంగా అన్ని విశ్వవిద్యాలయాలు పనిచేయాలని మొ.అంశాలపైన మాట్లాడటం జరిగినది. ఈ సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొని, అక్కడ ఇచ్చినటువంటి లక్ష్యాలను, చెప్పినటువంటి అంశాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయ అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేయడం జరిగినది. సంస్కృత భాష అభివృద్ధికి, సమాజానికి భారతీయ జ్ఞాన పరంపరను మరింత చేరువ చేయడానికి విభిన్న లక్ష్యాలు నిర్దేశించుకుని వాటికి అనుగుణంగా పనిచేస్తూ విశ్వవిద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.

## ఘనంగా వెంకట్ రాయల్ పుట్టినరోజు వేడుకలు...



**జులై 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్ గారి పుట్టినరోజు సందర్భంగా జూలై 9 న తిరుచానూరు నందు జరిగిన అన్నదాన కార్యక్రమం ఘనవిజయం సాధించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా. పసుపులేటి హరిప్రసాద్ గారు మరియు వుకా విజయ్ కుమార్ గారు హాజరై వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జనసేన తిరుపతి రూరల్ అధ్యక్షులు వెంకట్ రాయల్ జన్మదిన సందర్భంగా చంద్రగిరి నియోజవర్గం తిరుచానూరు నందు పద్మావతి అమ్మవారి దేవాలయం ముందు 300 మందికి డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ (ఆంధ్ర రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు) మరియు టిడిపి సీనియర్ నాయకులు ఊక విజయ్ కుమార్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు, తదుపరి వెంకట్రాయల్ స్వగృహం నందు భారీ కేక్ కట్ చేసి నియోజవర్గ కూటమి నాయకులతో సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమం నందు జనసేన జిల్లా నాయకులు హేమ కుమార్, ఆనంద్, చిన్న రాయల్, కలప రవి, టిడిపి ముఖ్య నాయకులు అల్మినేని మధు, వేమూరి మధు, గణపతి నాయుడు, తిరుచానూరు గ్రామ కమిటీ అధ్యక్షులు కిషోర్ రెడ్డి తిరుచానూరు టిడిపి నాయకులు మునిరత్నం, రమణ రాయల్, హరి రామ్ రెడ్డి, మరియు వెంకట్ రాయల్ మిత్ర బృందం జనసేన నాయకులు జన సైనికులు పాల్గొన్నారు...

## కార్మికుల హక్కును కాల రాసే లేబర్స్ కోడ్స్ ను రద్దు చేయాలని:

రైల్వే గ్రౌండ్ నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు సిఐటియు భారీ ప్రదర్శన ర్యాలీ



**గుంతకల్లు జూలై 9 (ప్రజాజ్యోతి):**కార్మికుల హక్కును కాల రాసే లేబర్స్ కోడ్స్ ను రద్దు చేయాలని పట్టణంలో రైల్వే గ్రౌండ్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియూ) 14 అనుబంధ సంఘాల ఆద్వర్యంలో భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద జగదీష్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియూ పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, అంగన్వాడి యూనియన్ రేష్మ,గంగ.ఆశ వర్కర్స్ ప్రమీల మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాలరాసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చిం ది. ఇవి అమలు జరిగితే కార్మికులు,ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారు...కావున ఈ లేబర్ కోడ్స్ రద్దు కై దేశ వ్యాప్తంగా ఆందోళనల తో పాటు సమ్మె నిర్వహిస్తామ న్నారు..ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ ఆపాలని కనీస వేతనం 26 వేల రూపాయల ను ఇవ్వాలని,ఆశ అంగన్వాడి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల ను,విద్యుత్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,10 గంటలు పని దినాన్ని ఉపసంహరించుకోవాలి 8 గంటల పని విధానాన్ని యధావిధానం కొనసాగించా లని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ యూనియన్ రంగనాయకులు,ప్రేమ్ కుమార్,కృష్ణ,విద్యుత్ కార్మిక రంగం ఎస్కే భాషా,పీరా, భవనిర్మాణం జాకీర్,వీరేష్, ఆటో యూనియన్ హరి, మోహన్ రంజిత్,సిపిఎం పార్టీ మద్దతు తెలుపుతూ మారుతి ప్రసాద్,జగ్గిలే రమేష్,రాము నాయక్,మహిళా సంఘం నాయకురాలు జ్యోతి,రంగ మ్మ,డివైఎఫ్ఐ నాయకులు చంద్ర,సురేంద్ర,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నూతనంగా పి.జి కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులకు బ్రిడ్జ్ కోర్స్ ప్రారంభోత్సవం

**జూలై 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో నూతనంగా పి.జి కోర్సుల్లో ప్రవేశించిన విద్యార్థులకు వారం రోజులపాటు అన్ని విషయాల పైన సమగ్రంగా బోధించే బ్రిడ్జ్ కోర్స్ కార్యక్రమాన్ని ఈరోజు విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారు సభాభవనం నందు ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొ. రజనీకాంత్ శుక్ల, సన్మానిత అతిథిగా స్కూల్ ఆఫ్ దర్శన డీన్ ప్రొ.వి.విష్ణు భట్టాచార్యులు విచ్చేసి దీపప్రజ్వాలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్లా మాట్లాడుతూ అన్ని పి.జి విభాగాల విద్యార్థులకు ఈ వారం రోజులపాటు సంస్కృత భాష, సంస్కృతంలో ఉన్నటువంటి శాస్త్రీయ అంశాలకు సంబంధించి నటువంటి పరిచయాత్మకమైన టువంటి బోధన ఈ వారం రోజులపాటు జరుగుతుందని, విద్యార్థులు అన్ని శాస్త్రాల యొక్క సమగ్ర జ్ఞానాన్ని సంక్షిప్తంగా ఈ బ్రిడ్జ్ కోర్స్ ద్వారా నేర్చుకోవచ్చు అని తెలియజేశారు. అనంతరం సన్మానిత అతిథి స్కూల్ ఆఫ్ దర్శన డీన్ ప్రొ.వి



.విష్ణుబట్టాచార్యులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో 14 పైగా శాస్త్రాలలో ఈ పి.జి కోర్సెస్ నిర్వహిస్తున్నారని, అన్ని శాస్త్రాలకు సంబంధించినటువంటి సంక్షిప్త పరిచయాత్మక విశేషాలు ఈ కోర్స్ ద్వారా నేర్చుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వ్యాకరణ విభాగం అధ్యక్షులు ప్రొ.పంకజ్ కుమార్ వ్యాస్ వ్యవహరించి కార్యక్రమాన్ని చక్కగా ఆయోజనం చేయడం జరిగినది. వ్యాకరణ విభాగం



సహాయక ఆచార్యులు డా.యశస్వి ఈ కార్యక్రమానికి అడిషనల్ కోఆర్డినేటర్గా ఉండి కార్యక్రమాన్నంతటిని చక్కగా నిర్వహించడం జరిగినది. నూతనంగా ప్రవేశించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ విద్యార్థులందరికీ సూచించడం జరిగింది.

# పేదరిక నిర్మూలనే.. సూపర్ సిక్స్ పథకాల అమలు

: శ్రీరామ్,శ్రీనివాస్ పోదూరు మండలం
జిన్నూరులో సుపరిపాలన
తొలి అడుగు కార్యక్రమం
ఏడాది పాలనలో పథకాల అమలు.
. కరపత్రాలు పంపిణీ
ప్రచారంలో భాగంగా ఇంటింటికి టిడిపి
నాయకుల రాకతో ప్రజల హర్షం

**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), న్యూస్, జులై – 9 :** పేదరికం నిర్మూలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని మాజీ ఉపసర్పంచ్లు గుబ్బల శ్రీరామ్, యలకల శ్రీనివాస్ అన్నారు .ఆదివారం పోదూరు మండలం జిన్నూరులో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనకు తొలి అడుగు గడపగడపకు ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ప్రశ్నిస్తే పోలీసులు గోడల దూకి వచ్చి కేసులు నమోదు చేసే వారిని కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రజా పాలన సాగిస్తుందని ప్రజలు నిర్భయంగా వారి సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు. దారిద్ర రేఖకు దిగువనున్న అట్టడుగు వర్గాలను ప్రజలు ప్రభుత్వం ప్రైవేట్ పార్ట్నర్షిప్ పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సంపన్నులుగా తయారు చేయాలన్నదే చంద్రబాబు ఆశయం అన్నారు. ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకున్నట్లు ప్రకటించారు త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ సొమ్ము బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని చెప్పారు. చదువుకున్న పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి అమ్మకు వందనం పథకం అమలు చేసిన చరిత్ర చంద్రబాబు అని అన్నారు ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రజలకు మరింత సేవ చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యం అని చెప్పారు. కార్యక్రమం యలకల శ్రీనివాస్ కో కన్వీనర్ బొడ్డాడ శైలజ ఆధ్వర్యంలో



నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో సంకు సుబ్రహ్మణ్యం, గుబ్బల శ్రీరామ్వుల్లూరి సత్య కామేశ్వరి ,బిరుదుకోట రాజేష్, నున్న గొప్పుల మహాలక్ష్మి,,మారిశెట్టి పద్మ, జ్యోతుల సత్య, నున్న గొప్పుల రమాదేవి పోదూరు మండల తెలుగు యువత అధ్యక్షులు జడ్డు సూర్య రావు(సూరి) ,పోదూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చొప్పల శ్రీనివాస్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

కార్మిక వర్గంతో పాటు రైతాంగానికి
తీవ్ర ఇబ్బందులు.సీఐటీయూ.

**పోదూరు / ఆచంట, జులై 9,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కార్మిక వర్గంతో పాటు రైతాంగం నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ అన్నారు. బుధవారం లేబర్ కోడ్లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వ్యతిరేకించాలని కార్మికులు నినాదాలు చేస్తూ ఆచంట రామేశ్వర స్వామి సత్రం నుంచి మన్నే వారి వీధి, కాపులపాలెం, మదన గోపాల స్వామి దేవాలయం, కచేరి సెంటర్ వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కచేరి సెంటర్లో మానవహారం నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. మండలంలో ఆచంట, వల్లూరులో సిఐటియు మండల కన్వీనర్ వైట్ల ఉషారాణి, బండి రంగారావు అధ్యక్షతన జరిగిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం అయింది. ఈ సమ్మెతో పాటు వ్యాపారస్తులు తమ తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బంద్ పాటించే కార్మికులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ వివిధ వర్గాల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై వ్యక్తమవుతున్న తీవ్రమైన ఆగ్రహం అసంతృప్తి ఈ సార్వత్రిక సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గుండెల్లో రైలు పరిగెత్తయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వ్యవసాయంపై చిన్న చూపు చూపిస్తుందని, వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించక, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు కాక రైతాంగానికి చేటు తెస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్లకు కట్టబెట్టి యంత్రాలను ప్రారంభించిందని విమర్శించారు. దేశంలో నలుగురు పారిశ్రామికవేత్తలకు సంపాదన దోసిపెట్టి రీతిలో బిజెపి ప్రభుత్వం పాల సాగిస్తుందని, రైతాంగాన్ని ఆదుకునే రీతిలో బడ్జెట్లో నిధులు కేటాయించలేదని విమర్శించారు. అనేక మంది రైతులు గిట్టుబాటు ధర రాక అప్పుల పాల ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు హమాలీలు



కార్మికులతో పాటు ఆశ అంగన్వాడి స్కీం వర్కర్లకు ఎటువంటి ఉద్యోగ భద్రత లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ వి ఎన్ శర్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, ప్రజాసంఘాల నాయకులు పి మోహన్ రావు, తలుపురి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, నెక్కంటి కృష్ణమూర్తి, మన్నే బ్రహ్మయ్య, చదలవాడ చంటిబాబు, ఉన్నమట్ల పద్మారావు, రొక్కాల దేవదానం,మైలే విజయలక్ష్మి, గుత్తుల శ్రీదేవి, నక్క శైలజ, కమల, చిట్టూరి వెంకటరమణ, పి మేరీ, నాగలక్ష్మి, బాలాజీ, నాగలక్ష్మి, దుర్గారావు, ధనలక్ష్మి, గంగారత్నం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకర లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.

**పోదూరు / పెనుగొండ, జులై 9,ప్రజాజ్యోతిన్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).**మోడీ తీసుకువచ్చిన ప్రమాదకర నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని పెనుగొండ మండల కేంద్రంలో పెద్ద ఎత్తున కార్మిక వర్గం కదం త్రొక్కింది. కార్మికులు పెనుగొండ గ్రామపంచాయతీ పార్కు నుండి వాసంశెట్టి వీరన్న స్మారక స్థూపం వరకు బ్రహ్మాండమైన ప్రదర్శన నిర్వహించారు. మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్, చంద్రబాబు తీసుకొచ్చిన 10 గంటల లేబర్ పని దినాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ సంక్షేమం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వాసంశెట్టి వీరన్న స్తూపం సెంటర్ లో జరిగిన సభకు సిఐటియు పెనుగొండ మండల అధ్యక్షుడు నాగిశెట్టి గంగారావు అధ్యక్షత వహించారు సభలో సిఐటియు నాయకుడు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ. దేశంలో పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలని, అధిక ధరలు అరికట్టాలని, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీల నాయకురాలు కానూరు తులసి మాట్లాడుతూ గత 42 రోజుల సమ్మె హామీలను అమలు చేసి గ్రాట్యూటీ అమలు చేయాలని కోరారు. స్కీం వర్కర్లు అంగన్వాడి, ఆశా, ఐకెపి యానిమేటర్లు, గ్రామపంచాయతీ, స్కూల్ ఆయాలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులను



ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నాయకుడు నాగిశెట్టి గంగారవు మాట్లాడుతూ బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, ఐకెపి యానిమేటర్లు, గ్రామపంచాయతీ వర్కర్లు, స్కూలు ఆయాలు, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వర్కర్లు, రైస్ మిల్ కార్మికులు పాల్గొన్నారు. యూనియన్లు నాయకులు పిడి పరమేశ్వరి, కంకిపాటి లక్ష్మి కుమారి, గెడ్డం లక్ష్మి, కొంబత్తుల వెంకటేశ్వరరావు, పొలమూరు బుజ్జి బాబు, పెద్దిరాజు, నాగరాజు, బంగారు విజయ, కోళ్ల విజయలక్ష్మి టి.దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సచివాలయం అధికారుల ను సన్మానించిన:కూటమి నాయకులు



**గుంతకల్లు జూలై 19 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సుపరిపాలనలో గ్రామస్థాయి లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకా లు లబ్ధిదారులకు అందవేసే విషయంలో ఎనలేని కృషి చేసినటువంటి గుంతకల్లు పట్టణంలోని 22వ వార్డు 19వ సచివాలయం అధికారులు బదిలీ పై వెళుతున్న సందర్భం గా 22వ వార్డు కూటమి నాయకులు 19వ సచివాల యం అధికారులను వారు చేసిన సేవలు కొనియాడుతూ వారిని శాలువా పూలమాలలు వేసి స్వీట్లు పంచుతూ ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో 22వ వార్డ్ ఎన్ డి ఏ కూటమి నాయకులు గుజిరి మొహమ్మ ద్ ఖాజా,బిజెపి నాయకులు కొలిమి. రామాంజనేయులు ,కె.వలిభాష, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పజ్జులు రెహ్మాన్,గుజిరి సురేష్, మాజీ కౌన్సిలర్ యాస్మిన్ యూసుఫ్, సైపుల్లా సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

: పార్టీ కన్వీనర్ జగ్జీవన్ రావ్
మొక్కలు నాటే కార్యక్రమం.. ముందుచూపు పాలనకు తార్కాణం
మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
పోదూరు మండలం అప్పన్నచెరువులో మాసివ్ ప్లాంటేషన్ కార్యక్రమం



**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, జులై -9 :** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అప్పన్న చెరువు టిడిపి కన్వీనర్ గుమ్మాపు జగ్జీవన్ రావ్ అన్నారు. రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు మంగళవారం మాసివ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గుమ్మాపు జగ్జీవన్ రావ్, పార్టీ సెక్రటరీ తోట అనిల్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న ప్రజా పాలకుడు అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ముందు చూపుతో భావితరాలకు మేలు జరిగేందుకు మంచి తార్కాణం అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.ఎన్ మూర్తి, యాలంగి నరసింహారావు, చల్లపూడి జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రోన్లతో నేర నియంత్రణకు బాపట్ల పోలీసుల కొత్త అడుగు

ఆరు అత్యాధునిక డ్రోన్లను విరాళంగా ఇచ్చిన దాతలను
ఘనంగ సన్మానించిన ఎస్పీ తుషార్ డూడి



**బాపట్ల జూలై 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో నేరాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణలో డ్రోన్ల వినియోగాన్ని బాపట్ల జిల్లా పోలీస్ శాఖ మరింత బలోపేతం చేసింది. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 6 అత్యాధునిక, డి జే ఐ మినీ 3 డ్రోన్లను దాతలు విరాళంగా అందించారు. వీటిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ చేతుల మీదుగా సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దాతలను ఎస్పీ ఘనంగా సన్మానించారు, అనంతరం ఎస్పీ మాట్లాడుతూ డ్రోన్ల వినియోగం వలన అసాంఘిక కార్యకలాపాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, విఐపి బందోబస్తు వంటి అంశాల్లో సమర్థవంతమైన నిఘా సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు . విరాళాలు అందించిన సంస్థలు నిజాంపట్నం నుంచి రాఘవేంద్ర ఇన్ఫ్రా, ఏ బి ఏ డి, ఓవర్సీస్, బ్లూ పెర్ల్ మెరైన్,రేపల్లె నుంచి,డిపిఎస్ ఫుడ్స్, భట్టిప్రోలు నుంచి వేములపల్లి రవికిరణ్,చెరుకుపల్లి నుంచి ఎన్ఎస్ఎల్ టెక్స్ టైల్స్, వేమూరు పోలీస్ స్టేషన్కు యోషిత హౌసింగ్.ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, పలువురు సీఐలు, ఎస్ఐలు, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** లైన్ కు అడ్డు గా ఉన్న చెట్లు కొమ్మలు తొలగి చుట, ఇతర మరమత్తులు కారణంగా రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు పొందూరు సబ్ స్టేషన్ పరిధిలో గల టౌన్ ఫీడర్ సంబంధించి పొందూరు, జోగన్నపేట తదితర గ్రామాలకు , తాడివలస సబ్ స్టేషన్ పరిధిలోగల తాడివలస, లచ్చయ్యపేట, లొద్దలపేట, గంద్రేడు గోరింట ,గోకర్ణపల్లి తుంగపేట ,లైదాం యాగాటి పేట నందు ఈ నెల 11 వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించి తమకు సహకారం అందించాలని కోరారు.

# జూలై 10న కోన ప్రభాకరరావు జయంతి వేడుకలు: అభిమానుల ర్యాలీకి ఘన ఏర్పాట్లు

**బాపట్ల జూలై 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** సేవే నా జీవితం అనే తత్వంతో జీవించి, బాపట్ల అభివృద్ధికి తన జీవితాన్నే అర్పించిన మహనీయుడు స్వర్గీయ కోన ప్రభాకరరావు 109వ జయంతి కార్యక్రమం, జూలై 10 బాపట్లలో భావప్రధంగా జరగనుంది. గురువారం,ఉదయం రథం బజార్ లోని కోన ఛాంబర్స్ వద్ద తండ్రికి నివాళులర్పించేందుకు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అభిమానులతో కూడిన ర్యాలీ బాపట్ల వీధుల్లో పండగ వాతావరణం లో జరగనుందని రఘుపతి తెలిపారు. నల్లమడ జిల్లా తండ్రి కల కలగానే మిగిలినా.. నల్లమడ జిల్లాగా చేయాలనే కోన ప్రభాకరరావు కల ఇప్పటికీ స్థానిక ప్రజల గుండెల్లో వెలుగులు కోరుతుందని చెప్పారు. ఆస్థానంలో బాపట్ల జిల్లాగా ప్రభాకర్ రావు కొడుకుగా నా హయాంలో రావడం తండ్రిగారైన కోన ప్రభాకర్ రావు అభిమానులకు కొంత ఊరటనిచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు విద్యార్థులకు స్థిరమైన భవిష్యత్తు కోసం ఎడ్యుకేషన్ సొసైటీ ఏర్పాటు చేయడం, పేదలకు ఇళ్లు, శుద్ధమైన నీటికి కాలువలు త్రవ్వించడం.. ఇవన్నీ ఆయన కలలు కాదు, చేసిన పనులే.వారు లేరనిపించదు.ఎందుకంటే ప్రతి విద్యార్థిలో, ప్రతి గోడలో వారి ఆత్మ ఉంది కేవలం రాజకీయ నాయకుడిగా కాదు..ఒక దాతగా, ఆదర్శవంతుడిగా నిలిచిన కోన ప్రభాకరరావు ని స్మరించేందుకు అభిమానులు



ఎక్కడున్నా బాపట్లకు తరలిరావాలని ఆయన కుమారుడు కోన రఘుపతి పిలుపునిచ్చారు. ఇది జయంతి కాదు.. ఒక ఉద్యమాన్ని మళ్లీ ప్రదర్శించుకునే రోజు అని పేర్కొన్నారు.

# సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన చెరుకూరి మధుశేఖర్...

### చంద్రగిరి ఎమ్మెల్యేను మర్యాదగాపూర్వకంగా కలిసిన నేతలు

**జూలై 9 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా చెరుకూరి మధు శేఖర్ మర్యాదపూర్వకంగా చంద్రగిరి ఎమ్మెల్యే పరివర్తి నాని నీ మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పులివెందుర్తి నానిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతల తెలియజేశారు. అలాగే టిడిపి తిరుపతి రూరల్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డికి సైతం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సందర్భంగా పులివర్తి నాని మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సహయ సహకాణలు అందించాలని సూచించారు.మధు శేఖర్ తో ష్టాటుగా పాక్స్ కమిటీ సభ్యులు



పాతకాల్వకు చెందిన జనసేన నాయకులు చిరంజీవి,



ముండ్లపూండి గ్రామానికి చెందిన మోహన్‌రెడ్డి ఉన్నారు. .

# సార్వత్రిక సమ్మెకు మద్దతుగా పోలవరంలో రైతు కూలీ,

### ఆదివాసి గిరిజన సంఘం, అంగన్వాడి, ఆశా వర్కర్ల నిరసన

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూలై 9** సార్వత్రిక సమ్మెకు మద్దతుగా, వ్యవసాయ రంగ పరిరక్షణకై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి పిలుపుమేరకు పోలవరం మండల కేంద్రంలోని గంగాభవాని థియేటర్ నుండి నిరసన ప్రదర్శన ఏటుగట్టువరకు జరిగింది. అనంతరం ఏటిగట్టు సెంటర్లో రాస్తారోకో నిర్వహించి రైతాంగ, కార్మిక, ఆదివాసీల సమస్యలను పరిష్కరించాలని పెద్ద ఎత్తున నినదించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుజం రామారావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ బాషా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, రైతాంగం పండించే పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని ఇంతవరకు తీసుకు రాలేదని దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. అమెరికా తోటి చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల వల్ల మన దేశ వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకు పోతుందని ఆ విధానాల నుండి కేంద్ర ప్రభుత్వం వెనక్కి రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున రైతాంగం నుండి భూములు గుంజుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని, రాజధాని పేరుతో మరో 42,000 ఎకరాల భూములను గుంజుకోవడం కోసం పథకం సిద్ధం చేసిందని




అన్నారు. రైతాంగ వ్యతిరేక కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత పోరాటాలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఆదివాసి గిరిజన సంఘం కార్యదర్శి కారం భాస్కర్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల సమస్యలను రైతాంగ సమస్యలను పరిష్కరించట్లేదని భారత దేశ ప్రజల సంపదను అంబానీ, ఆదానీలకి అప్పగిస్తున్నారని అన్నారు. అంగన్వాడీలు ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కుదించివేసి నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తీసుకొచ్చి కార్మిక వర్గానికి ఉన్న హక్కులన్నిటిని హరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల రైతుల సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్తులో పెద్దఎత్తున ఆందోళనలు చేయాల్సి ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సార్వత్రిక సమ్మెకు పోలవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సొబ్బన రాజశేఖర్ బాబు, క్లబ్ సభ్యులు సంఘీభావం తెలిపారు.సీఐటీయూ మండల కార్యదర్శి పి ఎల్ ఎస్ కుమారి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎస్ సాయి కృష్ణ, ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు కొమరం రామారావు దాడి రాముడు, మడి వెంకటగిరి,ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు బొరగం భూచంద్రరావు,గోకూరి పాండవులు,దర్ముల లక్ష్మి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ కు అర్హులైన వారు గడువులోపు నమోదు చేసుకోండి

### .ఏడీఏ శ్రీనివాస్
### .రైతులకు నాణ్యమైన ఎరువులు అందించండి డీలర్ లకు సూచన

**తాళ్లపూడి,జూలై9, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం మలకపల్లి రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమములో ముఖ్య అతిధిగా కొవ్వూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సి.హెచ్. శ్రీనివాస్ హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అర్హత కలిగి వివిధ కారణాల వలన ఇంకనూ పోర్టల్ నందు నమోదు కాని రైతులు 13.7.2025 వ తేదీ లోపు రైతు సేవా కేంద్రాల ద్వారా (గ్రీవెన్స్) ద్వారా నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. వరికి ఎకరాకు 570 రూపాయలు మినుము కు ఎకరాకు 300 రూపాయలు, అరటికి ఎకరాకు 3036 రూపాయలు ప్రీమియం చెల్లించిన యెడల ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట దిగుబడి తగ్గినప్పుడు రైతులకు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఎంపిక చేసిన పంటలకు పంట రుణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి బీమా



కంపెనీకి నేరుగా చెల్లిస్తారు. బ్యాంకు రుణాలు తీసుకోని రైతులు ప్రీమియంచెల్లింపునకు సమీపం లోని కామన్ సర్వీస్ సెంటర్ నందు లేదా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా నేరుగా వెబ్సైట్ లో/మొబైల్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు కనుక రైతులు అరటి ప్రీమియం చెల్లింపునకు 15-7-2025 తేదీ లోపు, మినుము పంటకు ప్రీమియం చెల్లింపునకు 31-7-2025 లోపు, వరి పంటకు ప్రీమియం చెల్లింపు కు 15-8-2025 వ తేదీ లోపు చెల్లించి పంటల బీమా పథకం లో నమోదు కావలసినదిగా కోరారు. ఈ



కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రుచిత, గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్, ఇన్సూరెన్స్ కంపెనీ, మరియు రైతులు పాల్గొన్నారు. అనంతరం ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లకు సమావేశం నిర్వహించి రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు విత్తనాలు మాత్రమేఅమ్మకాలు చేయవలెనని, ఎరువులు ఈ పి ఓ ఎస్ ద్వారా మాత్రమే అమ్మ కాలు చేయవలెనని, బిల్లులు తప్పనిసరిగా ఇవ్వవలెనని, ఎం ఆర్ పి. కి మించి అమ్మ కాలు చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు

# నేడు ఘనంగా షిరిడీ సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** గురు పౌర్ణమి పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రం లో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో వెలసియున్న శ్రీ షిరిడి సాయిబాబా వారి మందిరంలో నేడు గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహంచనున్నామని సాయి సేవకులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 5:15 కి కాకడ హారతి,6 గంటలకు సుప్రభాతం , ఏడు గంటలకు అభిషేకం ,8 గంటలకు సత్య వ్రతాలు ,12 గంటలకు హారతి ,మధ్యాహ్నం 2 గంటలకు అంగరంగ వైభవంగా బాబా వారి ఊరేగింపు, అనంతరం సాయి సేవకులు ధనలక్ష్మీ ,నాగుల వలస వారిచే బాబా వారి భజన పాటలు ,అమ్ముల సాంబ శివ రావు రచించిన బాబా వారి జీవిత చరిత్ర పారాయణం,సాయంత్రం హారతి కార్యక్రమంతో పూర్తి అగును అని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి ఆశీస్సులు పొందాలని పిలుపునిచ్చారు.



## మేదరమెట్లలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 2.0 నేడు



**బాపట్ల జూలై 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ 2.0 జిల్లా స్థాయి కార్యక్రమం గురువారం కొరిశపాడు మండలం మేదరమెట్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## బాపట్ల మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించిన పట్టణ ఎస్.ఐ చంద్రావతి






**బాపట్ల జులై 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు మహిళా, బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేసిన శక్తి యాప్ గురించి బాపట్ల మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులకు పట్టణ ఎస్.ఐ చంద్రావతి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాపట్ల పట్టణ ఎస్.ఐ చంద్రావతి విద్యార్థులతో సమావేశమై, శక్తి యాప్ వినియోగం, ఉపయోగాలు, విధివిధానాలపై సమగ్రంగా వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ ద్వారా మహిళలు, బాలికలు పోలీసులను ఎలా సంప్రదించవచ్చో వివరించారు. శక్తి యాప్ డౌన్‌లోడ్ మరియు రిజిస్ట్రేషన్ విధానం, అత్యవసర సమయంలో బటన్ వినియోగం గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితులలో సంప్రదించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి యాప్ హెడ్ కోర్టు బృందం ఏఎస్ఐ లక్ష్మీరాజ్యం కానిస్టేబుళ్లు ముని బాబు కుటుంబరావు నాయక్, జానకి స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని గర్భిణీ స్త్రీలు తప్పనిసరిగా తీసుకోవాలి.

**పాతపట్నం జూలై 09 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం మండలం గంగువాడ పి హెచ్ సి లో ఈ రోజు పి ఎం ఎస్ ఎం ఎ డే సందర్భంగా హాస్పిటల్ కి సంబంధించిన గర్భిణీ స్త్రీలను అన్ని పరీక్షలు చేయడం జరిగిందని డాక్టర్ పూర్ణిమ తెలియజేశారు. ప్రతి గర్భిణీ స్త్రీ కూడాని పోస్ట్కాహారాన్ని భుజించాలని అప్పుడే తన కడుపులో పెరుగుతున్న బిడ్డకు ఆరోగ్యం ఉంటుందని ఆమె చెప్పారు. అలాగే ప్రతి నెల 9 తేదీన



కూడా గర్భిణీ స్త్రీలకు పరీక్షలు జరుగుతుంది. అందులో భాగంగా చిన్న గుజ్జు వాడ గ్రామానికి చెందిన సత్య సాయి బాబా బృందం వారు మధ్యాహ్న భోజనం పథకం కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ లింగమూర్తి,ఎం ఎల్ హెచ్ పి లు,ఏఎన్ఎంలు, సి ఎల్ డబ్ల్యూ కే శ్రీనివాసరావు, హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తకోట పి. ఏ. సి. ఎస్. డైరెక్ట్ గా పైడి మురళి మోహన్.



**సరుబుజ్జిలి ,ప్రజా జ్యోతి న్యూస్:** సరుబుజ్జిలి మండల జనసేన అధ్యక్షులు పైడి మురళి మోహన్ కు పిన్న వయస్సులోనే అరుదైన గౌరవం లభించింది. కొత్తకోట - ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం డైరెక్టర్ గా మురళి మోహన్ నియమితులయ్యారు. కష్టపడి పనిచేసేవారికి కూటమి ప్రభుత్వంలో గుర్తింపు లభిస్తుంది అన్నది వస్తావ సత్యం, అందుకు నిదర్శనం పైడి మురళి మోహన్ పి. ఏ. సి. ఎస్. డైరెక్ట్ గా ఎంపిక. అనితకాలంలోనే జనసేన మండల అధ్యక్షులు గా బాధ్యతులు తీసుకోని రాత్రి - పగలు తేడాలు లేకుండా కష్టపడి, కూటమి ప్రభుత్వంలో కూన రవికుమార్ గెలుపులో కీలక భాగస్వామ్యులు అయ్యారు. తమ రాష్ట్ర నాయుకులు కోనెదల పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం నియోజకవర్గం ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ ఆదేశాలను తుచా తప్పకుండా పాటిస్తూ ప్రజల మన్నన పొందారు. ఇది మురళి మోహన్ కు దక్కవలిసిన గౌరవమే అని పార్టీ సభ్యులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియపరిచారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ నాకు ఈ పదవి మరింత బాధ్యత పెంచుతుందని, రైతు అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. నాకు అవకాశం కల్పించిన కూటమి నాయుకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాని అన్నారు.